Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 247 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 11 మంగళవారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

**సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్**

**మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం**



**న్యూఢిల్లీ:** భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ పక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు.


# అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

**కొత్తగా ఎన్నికైన వారి కోసం అవగాహన**

**శిక్షణ కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రాక**

**అసెంబ్లీ రూల్స్ గురించి జగన్ తెలుసుకుంటే మంచిది**

**ఢిల్లీలో మీడియాకు వివరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎపి స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.

మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. 'జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు. 'అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైకాపా ఎమ్మెల్యేలను కోరుతున్నా.

అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు' అని స్పష్టం చేశారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు.ఈనేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

# స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగస్వాములు కావాలి




**గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి**

**ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం**

**హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల**

**అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి**

**చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి**

**బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు

## అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది



**అమరావతి:** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు.

## కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన సీట్‌బృందం

**మరో కొందరి అరెస్టుకు రంగం సిద్ధం**



**అమరావతి:** తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్ట్‌లో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.

# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి



అమరావతి: స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎంఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పీఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధించే లక్ష్యంగా పెట్టుకున్నాం...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని పశువులు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని ప్రోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పేరిట తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్అవుతుందని... బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు.....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విచక్షణా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎంఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని...దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ???వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశించారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా.' అని అన్నారు. ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలకు ÷నాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. హెల్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి' అని బ్యాంకర్లను కోరారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం ఒక ఆంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాన. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి' అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడదుల చేసినట్లు తెలిపారు. జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఎఓ బషీర్ మట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యురిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చువల్గా ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌస్కే పరిమితమైన కేసీఆర్కు ప్రతిపక్ష హెూదా ఎందుకు

హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్కు ప్రతిపక్ష హెూదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్-బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్లో కేటీఆర్ – కవిత – హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

ప్రయాగరాజ్: ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్రాజ్కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్రాజ్లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

నారాయణపేట: తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్టాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## ఎన్నికలకు ముందు కూతలు అధికారంలోకి రాగానే కోతలు

**హైదరాబాద్:** తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూతలు.. ఎన్నికలయ్యాక కోతలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతల సర్కార్ అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రైతులకు రూ. 432 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 48 గంటల్లో క్లియర్ చేస్తామని ఉత్తమ్ చెప్పారని, ఉత్తమ్ కుమార్ మాటలు.. ఉత్తర కుమార ప్రగల్భాలేనని మండిపడ్డారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని దగా చేశారని తెలియజేశారు. పంటలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని బాధను వ్యక్తం చేశారు. రైతుల్ని ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాంగ్రెస్ కి బుద్ది చెప్పాలని ప్రజలు చూస్తున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు. సోనియా గాంధీతో లెటర్లు రాయించారని.. ఇప్పుడు హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. 11సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ రెడ్డికి అపాయింట్మెంట్ దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పోతున్నడు వస్తున్నడు కానీ.. రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ రేవంత్కు లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీలకు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాడులు లేవు, కేసులు లేవని హరీశ్రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాత్రి ఎవరు వస్తరో.. ఎట్ల అరెస్టులు చేస్తరో తెలయని పరిస్థితి ఉందన్నారు. ఆర్ఎంపీలను పోలీసులను పెట్టి వేధిస్తున్నారని.. ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని.. కేసులు పెట్టి బతుకు దెరువు లేకుండా చేస్తున్నారన్నారు. ఆర్ఎంపీలను రోడ్ల మీదకు తెచ్చారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య మంత్రి తక్షణం స్పందించి ఆర్ఎంపీలపై కేసులు పెట్టకుండా చూడాలని, ఎన్నికల హామీలో చెప్పినట్లు ట్రైనింగ్ ఇప్పించాలని, సర్టిఫికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో శిక్షణ ఇప్పించే ప్రయత్నం చేస్తే.. కొందరు స్టేలు తెచ్చారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ట్రైనింగ్ స్టార్ట్ చేసే ప్రయత్నం చేస్తే, స్టేలు తెచ్చారన్నారు. స్టేలు తెచ్చినా మేం మీ బతుకు దెరువు ఎక్కడా ఆపలేదన్నారు. ఆర్ఎంపీలు, ఎంపీలపై కేసులు పెట్టలేదని.. పోలీస్స్టేషన్ల చుట్టూ తిప్పలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డాయని హరీశ్రావు ఆరోపించారు. గీత కార్మికుల పొట్ట కొడుతున్నరు. అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, చివరకు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మొదటి హామీ మహాలక్ష్మి, చివరి హామీ పింఛన్లు దిక్కు లేదని.. రైతు రుణమాఫీ మీద ఏ ఊర్లకైనా పోదాం చర్చిద్దామన్నారు. ఇవ్వాల్సింది రూ.45వేల కోట్లు అని.. ఇస్తానన్నది 31 అని.. ఇచ్చినా అని చెబుతున్నది 21.. ఇచ్చింది రూ.15-రూ.16వేల కోట్లు మాత్రమేనన్నారు. రుణమాఫీ ఓ మోసమని.. రూ.15-16వేల కోట్లు ఎట్ల ఇచ్చిండంటే.. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రూ.8వేల కోట్లు, రుణమాఫీకి ఇచ్చిండని మండిపడ్డారు. రెండు నెలల పింఛన్ 2వేల కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి ఇచ్చిండని.. కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ చీరెలు వెయ్యి కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి మలిపిండన్నారు. కేసీఆర్ ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు బంద్ పెట్టిండని.. అందులో రెండు వేల కోట్లు.. పిల్లల ఫీజు రియింబర్స్ మెంట్ కూడా ఎగ్గొట్టిండు. రూ.2500 కోట్లు రుణమాఫీల కలిపిండని విమర్శించారు.

## బీసీల ఓట్లు వేయించుకొని
### బూరడి కొట్టించిన కాంగ్రెస్

**జగిత్యాల:** ఐఫోన్కు చైనా ఫోన్కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని..కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్ను తప్పుదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాల ను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

### ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు



**హైదరాబాద్:**తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ది దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్ధిదారుల కోసం తమ స్థలంలో లబ్దిదారుడు ముగ్గు పోసుకొని సిద్దమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్లైన్లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్దిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

# కనులపండుగా శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాంజనేయం.. అనే స్మరణతో మోగిన కూడలి**

**కోరిన కోర్కెలు తీర్చే అభయాంజనేయుడు**

**ఎమ్మెల్యే గిత్త.. గౌరు**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 10:**

నందికొట్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కోనిదేల క్రాస్ కూడలిలో సోమవారం శ్రీ కృష్ణ కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి, టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ.కోరిన కోర్కెలు తీర్చే ఇలవేలుపుగా అభయాం జనేయుడు భక్తుల పూజలందుకుంటున్నాడు అని అన్నారు. అదేవిధంగా భక్తుల కష్టాలు, దోషాలు, భయాలు పోగొట్టేందుకు ఆంజనేయస్వామి వెన్నంటే ఉంటారని అంటారు అని తెలిపారు. దేవుళ్లలో ఇతరులతో సమానంగా ఆంజనేయుడిని కొలుస్తారు. ప్రతీ ఏడాది ఆంజనేయ స్వామి దీక్షలు నిర్వహిస్తుంటారు అని పేర్కొన్నారు. రోగ పీడితులకు ఉపశమనం కలిగించే దేవుడని భక్తులు విశ్వసి స్తారు అని తెలిపారు. ప్రతీ మంగళ, గరు, శని వారాల్లో భక్తులు స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకొని పూజలు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రాంతంలో గతంలో పలుమార్లు ఎన్నో ప్రమాదాలు సంభవించినావని అయితే ఇప్పటి నుంచి ఆ ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు ఆంజనేయ స్వామి యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు ఈ యొక్క కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు పట్టణ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ప్రతి ఒక్క ఊరిలో ఈ గుడి ఉన్న లేకపోయినా హనుమాన్ గుడి తప్పనిసరిగా ఉంటుంది. హనుమాన్ గుడి లేకుండా ఊరు ఉండదు అనడంలో ఎలాంటి సందేహం లేదు అని తెలిపారు. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భముగా ఎలాంటి అవాచనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి ప్రశాంతంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ముగిసిందిఈ కార్యక్రమంలో కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి విగ్రహదాత కిరణ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# గాయత్రి దేవాలయాన్ని సందర్శించిన శ్రీ మఠం హరిహరాపురం పీఠాధిపతి.

విగ్రహానికి శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టకు హాజరైన సచ్చిదానంద సరస్వతి.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 10 :**

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని సుప్రసిద్ధ దేవాలయమైన శ్రీ గాయత్రీ దేవాలయానికి కర్ణాటకలోని శ్రీ మఠం హరిహరాపురం పరమ పూజ శ్రీ మద్దద్గురు శంకరాచార్య శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వాముల వారు పట్టణంలోని గాయత్రీ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ పీఠం హరిహర పురం స్వామీజీని స్థానిక నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త
జయసూర్య, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జ్ గౌర వెంకట్ రెడ్డి లు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పీఠాధిపతులు పట్టణంలోని కొణిదెల మలుపు వద్ద ఏర్పాటు చేసే శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే గిత్త,గౌరు లు తీసుకెళ్లారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పీఠాధిపతులు పాల్గొని ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# భగవత్ వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

తంగడంచ గ్రామం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 10 :**



నందికొట్కూర్ నియోజకవర్గ జూపాడు బంగ్లా మండలం, తంగడంచ గ్రామ వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో భగవత్ వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ మహోన్నత కార్యక్రమానికి గ్రామ ప్రజలు, సంఘ పెద్దలు, భక్తులు తో ప్రముఖ పండితుల వేద మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి, భక్తుల ఆధ్యాత్మిక ఉద్దీపనకు విశేషమైన అవకాశం ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సనాతన ధర్మానికి మార్గదర్శకంగా నిలిచిందని, వారి సేవలను స్మరించేందుకు ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం గొప్ప విషయం అని తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు, దాతలు, భక్తులు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమాంలో వాల్మీకి బోయ తెగ వారు మాజీ సర్పంచ్ పిక్కిలి శ్రీనివాసులు, గుర్రం బండి శ్రీనివాసులు, మండ్ల మల్లికార్జున, నల్లబోతుల వెంకటసుబ్బయ్య, నల్లబోతుల మద్దిలేటి, గ్రామ యువతీ యువకులు పెద్ద లు వీరి తో పాటు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం కర్నూల్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుజ్జుల పూర్ణ ప్రకాష్ నాయుడు, కర్నూల్ పట్టణం సెక్రటరీ మండ్ల చంద్ర శేఖర్, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధ్యక్షులు గుజ్జుల ఉపేంద్ర నాయుడు, నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుల్లయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి మీనిగ రామకృష్ణ . వాల్మీకి సేవా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, మిత్రులు, దాతలు వాల్మీకి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 10 :**





**సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ.**

జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో పకడ్బందీగా నిర్వహించాలని నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఆల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు. మున్సిపల్ కమిషనర్ బేబీ మాట్లాడుతూ. 1 నుంచి 19 ఏళ్ల లోపు వయసున్న వారికి వీటిని వేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇవాళ స్కూలుకు హాజరు కాని మరల అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు కాగా 1-2 ఏళ్ల చిన్నారులకు సగం మాత్ర(200 మి.గ్రా.) ఆపైన 19 ఏళ్ల వరకు మాత్ర(400 మి.గ్రా) ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పీహెచ్‌సీలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యా సంస్థల్లో అవగాహన కల్పించి, పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేయాలని తెలిపారు. మాత్రలు వేసుకున్న తర్వాత ఏమైనా ఇబ్బందిగా అనిపిస్తే వెంటనే దగ్గర్లోని వైద్యుడిని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. నులి పురుగుల సమస్య వల్ల పిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు అని పేర్కొన్నారు. రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి మందగించడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, అతిసారం, మలంలో రక్తం, వ్యాధి నిరోధక లక్షణాలు కనిపిస్తాయి తెలిపారు. అయితే దీని నివారణకు పరిశుభ్రత ఒక్కటే మార్గం. దీంతో పాటు ప్రభుత్వం పంపిణీ చేసే మాత్రలను తీసుకోవడం వల్ల కూడా నులి పురుగుల సమస్యను నివారించవచ్చు అని అన్నారు కార్యక్రమంలో వైద్యాధికారులు ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతు విశిష్ట సంఖ్య నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి : ఏవో షేక్షావలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 10 :**



నందికొట్కూరు అగ్రికల్చర్ ఏవో షే క్షావలి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ ( డిజిటలైజేషన్ ) చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ( యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని అని కావున రైతు సోదరులు ప్రతి రైతు కూడా ( స్వంత భూమి గల రైతులు మాత్రమే ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ రైతు14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. మరి ముఖ్యంగా రైతు విశిష్ట సంఖ్య నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ ఎవరు నమోదు చేసుకోవాలంటే," స్వంత రైతులు మాత్రమే చేసుకోవాలని ఏవో షే క్షావలి రైతులకు మీడియా ద్వారా తెలియజేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకుంటే ఉపయోగాల గురించి వివరిం చారు. ఆ ఉపయోగాలు ఏమిటంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు ( పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,) రాయితీలు, పెట్టుబడి మరియు ఎరువుల రాయితీలు, పంటల బీమా పంటలకు కనీసం మద్దతు ధర, పంటల రుణాలు మరియు వివిధ రకాల వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సేవలకు మొదలగు వాటికి రైతు సోదరులకుఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రీ ) చేసుకోవడానికి కావలసిన పత్రాలు,
పట్టాదార్ పాస్ బుక్, జిరాక్స్ లేదా వన్ బి అడంగల్, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింకు అయిన ఫోన్ తీసుకొని సొంత భూమి గల రైతులు వెంటనే మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద రైతు విశిష్ట సంఖ్య నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రీ ) చేసుకోవాల్సిందిగా అగ్రికల్చర్ ఏవో మీడియా ద్వారా రైతు సోదరులకు తెలియజేశారు.

# ఏపీలోని విద్యార్థులకు శుభవార్త.. ఇక ఇబ్బంది ఉండదు..



విద్యార్థుల కోసం ఏపీ సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనంలో మార్పులు చేయనుంది. ఇకపై విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో సన్నబియ్యంతో భోజనం అందించేందుకు చర్యలు ప్రారంభించారు. మరోవైపు సన్న రకాల వరి సాగు చేసే వారికి బోనస్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలోని విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదివే విద్యార్థుల కోసం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇకపై ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ ప్రతిపాదనలు చేయగా.. మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

నారా లోకేష్ ప్రతిపాదనకు ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకరిస్తామని చెప్పారు. అలాగే మంత్రివర్గం కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇష్టమైన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.స్కూలు విద్యార్థులతో పాటుగా, ఇంటర్ కాలేజీల్లో చదివే విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పేరుతో ఈ కార్యక్రమం అమలవుతోంది. అయితే బియ్యం బాగాలేవనే కారణంతో చాలా పాఠశాల్లలోని విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఆ మేరకు సన్న బియ్యంతో భోజనం అందించాలని నిర్ణయించింది. ఆ మేరకు చర్యలు ప్రారంభించింది. దీనిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందించాలని నిర్ణయించిన ఏపీ ప్రభుత్వం.. ఈ క్రమంలోనే మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. రాష్ట్రంలో సన్న రకాల వరి సాగును ప్రోత్సహించాలని నిర్ణయించింది. సన్నరకాలు పండించే రైతులకు ప్రత్యేక బోనస్ అందించాలని నిర్ణయించారు. అలాగే పేదలకు, తెల్లరేషన్ కార్డు దారులకు పంపిణీ చేసే బియ్యాన్ని కూడా మార్చే ఆలోచన చేస్తోంది. రేషన్ బియ్యంలో అధిక శాతం రీసైక్లింగ్ అవుతున్న పరిస్థితుల్లో.. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా సన్నరకాల వరిసాగుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.స్కూలు విద్యార్థులకు రిలీఫ్ కలిగించేలా ఏపీలో నో బ్యాగ్ డే అమలు చేయనున్న సంగతి తెలిసిందే. ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేయాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఇప్పటికే ఆదేశించారు. ఆ రోజున విద్యార్థుల కోసం వేరే కరికులర్ యాక్టివిటీస్ నిర్వహించనున్నారు. ఇక ఇప్పుడు మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం చేర్చాలని నిర్ణయించటంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో మంత్రులకు ర్యాంకులు..

ఎన్ఎండీ ఫరూఖ్ – మైనార్టీ, న్యాయ శాఖల మంత్రి
కందుల దుర్గేష్ – పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి
కొండపల్లి శ్రీనివాస్ – ఎమ్ఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎమ్పవర్‌మెంట్ శాఖల మంత్రి
నాదెండ్ల మనోహర్ – ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి
డోలా బాలవీరాంజనేయస్వామి – సాంఘిక సంక్షేమం, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ శాఖల మంత్రి
నారా చంద్రబాబు నాయుడు – ముఖ్యమంత్రి
సత్యకుమార్ – ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ మంత్రి
నారా లోకేష్ – ఐటీ, మానవవనరుల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖల మంత్రి
బీసీ జనార్థన్‌రెడ్డి – రహదారులు, భవనాల శాఖ మంత్రి
పవన్ కళ్యాణ్ – డిప్యూటీ సీఎం
సవిత – బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి
కొల్లు రవీంద్ర – గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి
గొట్టిపాటి రవికుమార్ – విద్యుత్ శాఖ మంత్రి
నారాయణ – మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి
టీజీ భరత్ – పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి
ఆనం రామనారాయణరెడ్డి – దేవాదాయ శాఖ మంత్రి
కింజరాపు అచ్చెన్నాయుడు – వ్యవసాయం, సహకారశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలు
మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి – రవాణా, యువజన సర్వీసులు, క్రీడలు
గుమ్మడి సంధ్యారాణి –స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ
వంగలపూడి అనిత – హోం శాఖ
అనగాని సత్యప్రసాద్ – రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖలు
నిమ్మల రామానాయుడు – జలవనరుల అభివృద్ధి శాఖలు
కొలుసు పార్థసారథి – గృహ నిర్మాణం, I&PR శాఖలు
పయ్యావుల కేశవ్ – ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల శాఖలు
వాసంశెట్టి సుభాష్ – కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్



పనితీరు, ఫైల్స్ క్లియరెన్స్ ఆధారంగా ఏపీ ప్రభుత్వం.. మంత్రులకు ర్యాంకులు విడుదల చేసింది. అయితే ఈ మంత్రుల జాబితాలో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలవగా.. ఆఖరి ప్లేస్‌లో మంత్రి వాసంశెట్టి సుభాష్ నిలిచారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రివర్గంలో కీలకమైన పవన్ కళ్యాణ్, నారా లోకేష్, వంగలపూడి అనిత ఏ స్థానాల్లో ఉన్నారంటే?

ఇవాళ జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక విషయాలు వెల్లడించారు. మంత్రుల పనితీరు ఆధారంగా వారికి ర్యాంకులు కేటాయించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ నెలఖారు వరకు.. మంత్రుల వద్దకు వచ్చిన దస్త్రాలను క్లియర్ చేయడం ఆధారంగా వారికి ర్యాంకులు ఇచ్చారు. ఈ ర్యాంకుల్లో మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలిచారు. ఇక చిట్ట చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదో స్థానంలో ఉండగా.. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత 20వ స్థానంలో నిలిచారు. ఇక మంత్ర నారా లోకేష్ 8వ స్థానంలో ఉన్నట్లు ఈ లిస్ట్ చెబుతోంది. మంత్రులు తమ వద్దకు వచ్చిన దస్త్రాలను వేగంగా క్లియర్ చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో పనితీరును ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చినట్లు మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇక ఈ లిస్ట్‌లో తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం స్పష్టం చేశారు. దస్త్రాల క్లియరెన్స్‌లో మొదటి నుంచి చివరివరకు వరుసగా మంత్రుల పేర్లు వారి శాఖలు కింద ఇవ్వడం జరిగింది.



## వైసీపీకి రాజీనామాలపై జగన్ స్పందన

విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి అయినా.. ఎవరైనా పార్టీని వీడి వెళ్లేవారు ఒక విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. భయపడి, లొంగి.. వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, నమ్మకం ముఖ్యమని తేల్చి చెప్పారు. అదే సమయంలో ఇవాళ వైసీపీ ఉందంటే.. అది నాయకుల వల్ల కాదని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

వైసీపీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి.. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఇటీవల సంచలన ప్రకటన చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఎంపీ పదవితోపాటు.. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాను ఏ పార్టీలో చేరడం లేదని తేల్చి చెప్పిన విజయసాయిరెడ్డి.. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తానని చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. పార్టీ అధికారంలో ఉన్నపుడు ఉండి.. అధికారం పోయిన తర్వాత రాజీనామా చేయడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి మాత్రమే కాకుండా.. ఇప్పటివరకు పార్టీని వీడినవారు.. వీడాలి అనుకునేవారికి వైఎస్ జగన్ కీలక విషయాలు చెప్పారు.

వ్యక్తిత్వం, విశ్వాసం అనేవి రాజకీయాల్లో చాలా ముఖ్యమని వైఎస్ జగన్ తెలిపారు. ప్రలోభాలకు లొంగి.. లేదంటే భయపడి.. వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. అయితే ఇది ఒక్క విజయసాయిరెడ్డికి మాత్రమే కాదని.. అధికారం పోయిన తర్వాత గత కొన్ని నెలలుగా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందని జగన్ స్పష్టం చేశారు. ఇంకా ఒకరో.. ఇద్దరో వైసీపీ నుంచి వెళ్లిపోయే వాళ్లు ఉంటే వాళ్లకైనా ఇదే వర్తిస్తుందని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. వైసీపీ పార్టీ ఇవాళ.. ఉంది అంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు.

వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి అంశాన్ని ప్రస్తావించారు. వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని తెలిపారు. 5 ఏళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుందని.. అందుకే విశ్వసనీయత ముఖ్యమని పదే పదే గుర్తు చేశారు. వైసీపీ రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదు అవుతున్న కేసులపైనా ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలపై చంద్రబాబు ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా మద్యం విషయంలో కూడా మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని జగన్ ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి అని.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం.. వారిపై కేసులు పెట్టడం ద్వారా తమ పార్టీని, పార్టీ నేతలు ఇబ్బంది పెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తోందరని జగన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

### పథకాలకు ముహూర్తం ఫిక్స్..



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. ఈ క్రమంలోనే ఏపీ వాసులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా వంటి పథకాలను అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని.. ఇందుకోసం వచ్చే 3 నెలల పాటు అంతా కలిసి జనంలోకి వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం వెల్లడించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో ఇవాళ భేటీ అయిన ఏపీ కేబినెట్ మొత్తం 21 అంశాలకు ఆమోద ముద్ర వేసింది. ఏప్రిల్ నెల నుంచే ఏపీలో మత్స్యకార భరోసా అమలు చేయాలని ఏపీ మంత్రి వర్గం నిర్ణయించింది. మరోవైపు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయం చీసుకుంది. మరోవైపు.. అన్నదాత సుఖీభవ పథకం కోసం విధివిధానాలు రూపొందించాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

వచ్చే 3 నెలల పాటు జనంలోకి వెళ్లాలని.. మంత్రులకు సూచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని హితవు పలికారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యత మొత్తం మంత్రులే తీసుకోవాలని వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల మార్జిన్‌ను భారీగా పెంచుతూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 10.5 శాతం ఉన్న లిక్కర్ షాపుల మార్జిన్‌ను 14 శాతానికి పెంచేందుకు ఏపీ మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

ఇదే సమయంలో ఎంఎస్ఎంఈ, ఎంఈడీపీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, టెక్స్‌టైల్ అండ్ గార్మెంట్స్ పాలసీల్లో పలు సవరణలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు చేయూతను అందించేలా విధానాల్లో సవరణలకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ఇలాంటి వారికి విద్యుత్ సహా పలు విభాగాల్లో ప్రత్యేక రాయితీలు, అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆమోదం తెలిపిన దాదాపు రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మరోవైపు.. రాష్ట్రంలో 2014–2019 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ అధికారంలో ఉండగా చేపట్టిన నీరు–చెట్టు పనులకు సంబంధించి ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న బిల్లులకు మంత్రివర్గం మోక్షం కల్పించింది. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నిర్మించే ఇళ్లకు కొత్త టెండర్లు పిలిచే అంశంపైనా మంత్రివర్గంలో చర్చ జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పోటు కార్మికులకు సంబంధించిన 15 పోస్టులను సూపర్‌వైజర్ స్థాయికి పెంచేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి జిల్లా తమ్మినపట్నం.. కొత్తపట్నంలో చెన్నై–బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి పరిహారం కింద ఒక్కో ఎకరానికి రూ.8 లక్షల చొప్పున దాదాపు రూ.79 కోట్లు చెల్లించేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

## ఎన్నికలప్పుడు మొత్తుకున్నా వినలేదు..ఆ డబ్బులెక్కడ...



ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి తొమ్మిది నెలల పాలనలో చేసిన విధ్వంసాలు అన్నీ ఇన్నీ కావన్నారు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీల పేరుతో ఊదర గొట్టిన చంద్రబాబు.. ఆ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కూటమి 9 నెలలో పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పులపాలైందని.. తనలా చంద్రబాబు పథకాలకు బటన్ ఎందుకు నొక్కలేకపోతున్నారని ప్రశ్నించారు.

'బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ' కాస్త 9 నెలల తర్వాత 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ'గా మారిందని ఎద్దేవా చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎష్ జగన్. ఈ తొమ్మిది నెలలలో కూటమి ప్రభుత్వం అప్పుల్లో రికార్డ్ బద్దలు కొట్టిందని.. ఏకంగా 80 వేల కోట్లు అప్పు తెచ్చిందని.. అమరావతి నిర్మాణం పేరుతో మరో రూ.52 వేల కోట్ల అప్పులు చేయబోతోందని ధ్వజమెత్తారు. ఈ 9 నెలల కాలంలో మొత్తం అప్పులు రూ.1.45 లక్షల కోట్లకుపైనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పథకాలు అమలు చేయడం లేదని.. అలాంటప్పుడు ఈ రూ.1.45 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. బటన్ నొక్కడం పెద్ద పనా.. ముసలోళ్లు కూడా బటన్ నొక్కుతారంటూ మాట్లాడిన చంద్రబాబు ఈ తొమ్మిది నెలల్లో ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు జగన్. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఇంటింటా ప్రచారం చేశారని.. 'నీకు రూ.రూ. 15వేలు, నీకు రూ.15వేలు' అంటూ గొప్పలు చెప్పి హామీలపై ఇంటింటికీ బాండ్లు కూడా ఇచ్చారన్నారు. ఒకవేళ ఈ హామీలను అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయమన్నారని.. మరి ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, బాండ్ల ఏమయ్యాయో చెప్పాలన్నారు. కొత్త ఉద్యోగాలు ఇచ్చింది లేదు కానీ ఉన్న ఉద్యోగాలు పీకేశారని మండిపడ్డారు జగన్. 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు, మద్యం షాపుల్లో పనిచేసే 18 వేల మంది ఉద్యోగుల్ని తొలగించారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను కూడా కుదిం చేస్తున్నారన్నారు. ఐఆర్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగు లను మోసం చేశారని.. పీఆర్సీ ఛైర్మన్‌తో బలవంతంగా రాజీనామా చేయించారన్నారు జగన్. ఉద్యోగులకు మూడు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉద్యోగ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏ నెల ఒకటో తారీఖు జీతాలిస్తున్నారో చెప్పాలని.. ఇది ఆర్థిక విధ్వంసం అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నాలుగు పోర్టులు ప్రారంభించామని.. పది పిషింగ్ హార్బర్‌ల నిర్మాణం కూడా చేపట్టామన్నారు జగన్.. వాటిని ఇప్పుడు ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని.. కూటమి అధికారంలోకి వచ్చాక ఆస్తులన్నింటిని అమ్మేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీకి సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖలు రాస్తున్నారని.. చంద్రబాబు దృష్టిలో సంపద సృష్టి అంటే.. తన ఆస్తులు, తన వాళ్ల ఆస్తులు పెంచుకోవడమేనన్నారు. రాష్ట్రంలోఇసుక స్కాంలు జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వ హయాంలో కంటే డబుల్ రేట్లకు ఇసుక అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మద్యం షాపులు ప్రైవేట్ పరంచేశారన్నారు. ఇసుక, మద్యం, ఫ్లై యాష్.. ఇలా అన్ని మాఫియాలేనన్నారు. ప్రతీ నియోజక వర్గంలో.. మండలంలో, గ్రామంలో పేకాట క్లబ్‌లు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

పెద్ద బాబు, చిన్నబాబు ఆధ్వర్యంలోనే ఇవన్నీ నడుస్తున్నాయ న్నారు. ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంటే.. చంద్రబాబు ఆదాయం పెరుగుతోందన్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టే సంపద సృష్టి జరగడం లేదని.. రాష్ట్ర ఆదాయం ఆవిరి అవుతోందన్నారు మాజీ ముఖ్యమంత్రి. ఇన్ని జరుగుతున్నా.. చంద్రబాబును ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు. ప్రశ్నించేవారిని వేధిస్తున్నారని..


సంపాదించే మార్గం ఉంటే తన చెవిలో చెప్పమని చంద్రబాబు అంటున్నారని సెటైర్లు పేల్చారు. చంద్రబాబు మోసాల్లో పీహెచ్‌డీ చేశారని.. నటనలోనూ మేటి అన్నారు. నటనలో బాబుకి అవార్డు ఇవ్వాల్సిందేన ని.. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమేనన్నారు. తప్పుడు ప్రచారం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని.. దావోస్ పర్యటనలకు వెళ్లి అబద్ధాలు చెప్పారన్నారు. చంద్ర్‌బాబు కేంద్ర బడ్జెట్‌లో ఏం సాధించారని ప్రశ్నించా రు.. చంద్రబాబు పలుకుబడి ఏపాటిదో ఇక్కడే అర్థమవుతోందన్నారు. బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.

## రూ.5కే కిలో చికెన్.. కండిషన్ ఉందండోయ్

కేజీ చికెన్ కేవలం రూ.5కే.. మంచి ఆఫర్ రండి బాబూ రండి అంటూ ఓ షాపు యజమాని మైక్ పెట్టి అనౌన్స్ చేస్తున్నారు. ఇంకేముందు జనాలు రూ.5కే చికెన్ అనగానే షాపుకు క్యూ కట్టారు.. రూ.5 ఇచ్చి చికెన్ తీసుకెళ్తున్నారు. కాకపోతే అక్కడ చిన్న కండిషన్ ఉంది.. అదేం టంటే.. కేజీ చికెన్ కావాలంటే రూ..5 నోటు తీసుకెళ్లాల్సి ఉంటుంది. రూ.5కే కిలో చికెన్ ఏంటని షాకవుతున్నారా.. మీరు వింటున్నది నిజమే. కేవలం రూ.5 ఇస్తే చాలు కేజీ చికెన్ ఇస్తామని ఆఫర్ ప్రకటించారు.. కాకపోతే చిన్న కండిషన్ అప్లై అంటున్నారు షాపు యజమాని. ఇంతకీ కండిషన్ ఏంటి?.. రూ.5కే చికెన్ ఎందుకు ఇస్తున్నారో తెలిస్తే కాస్త వెరైటీగా అనిపిస్తోంది. విజయనగరం జిల్లా రాజాంలో ఓ చికెన్ షాపు యజమాని ప్రకటించిన ఈ ఆఫర్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజాంలో ఎంఆర్ చికెన్ షాపును నిర్వహిస్తున్న యజమాని మాంసం ప్రియులకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించారు. తన షాపుకు కూడా బిజినెస్ ప్రమోషన్ కోసం ప్లాన్ చేశారు.రూ.5కే కిలో చికెన్ ఇస్తామని ప్రకటించారు.. కాకపోతే చిన్న కండిషన్ ఉంది. కేజీ చికెన్ కావాలంటే.. 5 రూపాయల నోటు తీసుకెళ్లాల్సి ఉంటుంది. వెంటనే ఆ ఆలోచనను అమలు చేసి కస్టర్మలకు బంపరాఫర్ ప్రకటించా రు. రూ.5కే కిలో చికెన్ అంటూ ప్రశ్నించారు. ఎంఆర్ చికెన్ షాపు యజమాని.. మైక్ పెట్టి మరీ రూ.5 నోటుకి కిలో చికెన్ ఇస్తామని అనౌన్స్ చేశారు. ఇంకేముంది జనాలు షాపు దగ్గరకు క్యూ కట్టారు.. చాలామంది రూ.5 నోటు ఇచ్చి కేజీ చికెన్ పట్టుకెళ్లారు. అంతేకాదం డోయ్ ఎంఆర్ చికెన్ షాపు యజమానికి దేశభక్తి కూడా ఎక్కువే.. తన షాపులో దేశంలోని ప్రముఖుల ఫోటోలను కూడా ఏర్పాటు చేశారు. తన షాపులో ఐదుగురికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంకేం రాజాంవాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి.. రూ.5 నోటు ఇచ్చి కేజీ చికెన్ తీసుకెళ్లండి. మరి రూ.5కే చికెన్ షాపు యజమానికి లాభాల ఉండవు.. అసలే మార్కెట్‌లో కేజీ చికెన్ ధర రూ.240 వరకు నడుస్తోంది. మరి ఇలాంటప్పుడు ఈయన ఏ ధైర్యంతో ఆఫర్ పెట్టారని పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మహిళల కోసం ఉపాసన గొప్ప నిర్ణయం..

టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ సతీమని ఉపాసన కీలక నిర్ణయం తీసుకున్నారు. తన తాత అపోలో ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి 93వ జన్మదినాన్ని పురస్కరించుకుని అపోలో సంస్థల వైస్ ఛైర్మన్, రామ్‌చరణ్ సతీమణి ఉపాసన ఫౌండేషన్ తరఫున ఏపీలో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ సతీమణి ఉపాసన. తన తాత పుట్టిన రోజు సందర్భంగా పెద్ద మనసుతో కీలక ప్రకటన చేశారు.



రామ్‌చరణ్ బాబాయి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ప్రకటించారు. అపోలో సంస్థల ఉపాధ్యక్షురాలి హోదాలో.. ఉపాసన తన తాత, అపోలో హాస్పిటల్స్ అధినేత ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తాత ప్రతాప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ట్వీట్ చేశారు. అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలను సమూలంగా మార్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చారు.ఈ సమాజం కోసం ఒక గొప్ప అడుగు ముందుకు వేస్తున్నామన్నారు.. రాష్ట్రంలోని 109 అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని ప్రకటించారు. ముందుగా పిఠాపురంలో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని.. రాష్ట్రవ్యాప్తంగా పిల్లలు, మహిళలకు మెరుగైన వైద్య సేవలు, పౌష్టికాహారం అందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యం అన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి సంబంధించి త్వరలోనే ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి విధానాలను రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో చేపట్టబోయే ఈ కార్యక్రమానికిఅపోలో హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు చెందిన సీఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు.'గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అనంతరం మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం.. ప్రసూతి, శిశు మరణాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం. మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తాం. ఇది ప్రారంభం మాత్రమే.. త్వరలోనే 109 అంగన్‌వాడీ భవనాలు పునరుద్ధరిస్తాం' అంటూ ట్వీట్ చేశారు.

## ట్రంప్‌కు కేఏ పాల్ వార్నింగ్..!



అక్రమ వలసదారులను భారత్‌కు తరలించిన నేపథ్యంలో.. వారి కాళ్లు చేతులు కట్టేసి తీసుకురావటంపై కేఏ పాల్ సీరియస్ అయ్యారు. వాళ్లేమైనా ఉగ్రవాదులా.. రేపిస్టులా అని ప్రశ్నించారు. భారతీయుల కోసం తాను ఏమైనా చేస్తానని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే.. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అమెరికా పర్యటన రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలపైనో.. రాజకీయ పార్టీల నేతలపైనో విమర్శలు చేసే కేఏ పాల్.. ఈసారి ఏకంగా అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం కామెంట్లతో ఆగకుండా వార్నింగ్ కూడా ఇచ్చారు. తాను భారతీయుల కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎవరితో పెట్టుకున్నా భారతీయులతో పెట్టుకోవద్దని ట్రంప్‌కి వార్నింగ్ ఇచ్చారు. ట్రంప్ తనకు స్నేహితుడు కాబట్టి.. ముందుగా సూచన చేస్తున్నానని కేఏ పాల్ చెప్పుకొచ్చారు. విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ పౌరులకు ట్రంప్ బేడీలు వేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారని కేఏ పాల్ ప్రశ్నించారు. ఒకప్పుడు నరేంద్ర మోదీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు తెగ పొగుడుతున్నాడని కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతుంటే మన ఎంపీలు ఏం చేస్తున్నారని పాల్ ఫైర్ అయ్యారు. అమెరికాలో ఇబ్బందులు పడుతున్న భారతీయులంతా కేఏ పాల్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని.. అమెరికాలో భారతీయులకు ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు పాల్. డొనాల్డ్ ట్రంప్ భార్య కూడా అమెరికాకు విజిట్ వీసా మీదే వచ్చిందని కేఏ పాల్ తెలిపారు. ఆమెను కూడా ఇప్పుడు పంపించేస్తే కుదురుతుందా..? అని పాల్ లాజిక్ లాగారు. ట్రంప్‌కి మిలానియా మూడో భార్య అని గుర్తు చేసిన పాల్.. ఏపీలో పవన్ కళ్యాణ్ కూడా ట్రంప్‌ను ఫాలో అవుతున్నాడంటూ కేఏ పాల్ సెటైర్లు వేశారు.




# యువతలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

క్యాన్సర్ రేట్ పెరిగిందని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రధానంగా 50 ఏళ్లకంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో క్యాన్సర్ కేసులు పెరిగాయని స్పష్టం చేసింది. నెట్‌వర్క్ ఓపెన్‌లో ఇటీవల ప్రచురించిన అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు పెరిగాయాని స్పష్టం చేసింది. అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపింది. పెద్దప్రేగు క్యాన్సర్‌తో సహా జీర్ణశయాంతర క్యాన్సర్‌లు, అన్ని రకాల క్యాన్సర్‌ల కంటే.. 14.80% ఎక్కువగా పెరుగుతున్నాయి. పరిశోధన ఏమి గుర్తించింది.. ఈ పరిశోధనలో 2010 నుంచి 2019 మధ్య కాలంలో 50,000కు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. దీనిలో 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న క్యాన్సర్ పేషెంట్స్‌పై ముందస్తుగా దృష్టి సారించింది. ఈ కాలవ్యవధిలో 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో క్యాన్సర్ రేటు పెరిగిందని గుర్తించారు. ఇది సంవత్సరానికి సగటున 0.28% పెరుగుదల ఉంది. అపెండిక్స్ క్యాన్సర్ కేసులు 252% పెరిగాయి, పిత్త వాహిక క్యాన్సర్లు 142% పెరిగాయి, గర్భాశయ క్యాన్సర్లు 76% పెరిగాయని ఈ అధ్యయనంలో గుర్తించారు.

**మహిళల్లో ఎక్కువ..**
మహిళల్లో సగటున 4.4% క్యాన్సర్ కేసులు పెరిగినట్లు ఈ అధ్యయనంలో గుర్తించారు. అయితే పురుషులలో 4.91 శాతం క్యాన్సర్ రేట్ తగ్గింది. యాభై ఏళ్లు పైబడిన వారిలో క్యాన్సర్ నిర్ధారణ రేట్లు తగ్గాయని గుర్తించారు. ముప్పైల్లో... క్యాన్సర్ రేటు పెరిగిందని కనుగొన్నారు. యువకులలో జాతి ఆధారంగా పరిశీలించినప్పుడు.. అమెరికన్-ఇండియన్ లేదా అలాస్కా స్థానికులు, ఆసియన్లలో క్యాన్సర్ రేటు ఎక్కువగా ఉంది. శ్వేతజాతీయులలో వృద్ధి రేట్లు స్థిరంగా ఉంది, నల్లజాతీయులలో తగ్గింది.

# బెండకాయల్ని రెగ్యులర్‌గా తింటే...







బెండకాయలు.. వీటిని ఎక్కువగా తింటారు. ఈ కూరగాయతో కూర, సాంబార్, రసం ఇలాచేసుకుని తింటారు. ఎక్కువగా వీటిని కూరలా చేసుకుని తింటారు. అయితే, వీటిని రెగ్యులర్‌గా తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో పూర్తిగా తెలుసుకోండి.

పోషకాలు.. బెండకాయలో విటమిన్ ఎ ఉంటుంది. కాబట్టి, ఇది కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. అదే విధంగా విటమిన్ కె స్ట్రోక్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో కాల్షియం ఉంటుంది. ఇవి ఎముకలు, దంతాల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాదు, ఇందులో మెగ్నీషియం ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

క్యాన్సర్ కణాలు.. బెండకాయలు బాడీలో మంటను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాల్లో మంటని తగ్గిస్తాయి. ఇది శరీరం నుండి ఫ్రీ రాడికల్స్ తొలగించడంలో, శరీరంలో మంటను తగ్గించంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా, బెండకాయల్లో క్యాన్సర్ కణాలను చంపి, వాటిని అభివృద్ధి చెందకుండా చేసే సామర్థ్యం ఉంది. కాబట్టి. వీటిని తీసుకోండి.

కొలెస్ట్రాల్ తగ్గడం.. కొలెస్ట్రాల్‌తో ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుంది. అందుకే ఫైబర్ ఎక్కువగా ఉన్న బెండకాయల్ని తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఎందుకంటే ఫైబర్ తీసుకుంటే కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, ఎక్కువగా తినరు. బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

జీర్ణ సమస్యలు.. నేటి కాలంలో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడతారు. అలాంటి వారికి గుండెల్లో మంట, ఎక్కువగా ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. కానీ, జీర్ణ సమస్యల్ని తగ్గించడంలో బెండకాయలు బాగా పనిచేస్తాయి.

జిగురు తగ్గాలంటే.. అదే విధంగా, బెండకాయల్ని వండడానికి చాలా మంది ఇష్టపడరు. అందుకు కారణం. అందులో జిగురు ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే వీటిని ముక్కలుగా కట్ చేసి కాసేపు ఫ్యాన్ కింద ఆరబెట్టండి. ఆ తర్వాత దీనిని వండండి. అదే విధంగా, వీటిని వండే ముందు కాసేపు ఫ్రై చేయండి. దీంతో జిడ్డు అనేదే ఉండదు.




శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో పండ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే ఆయా సీజన్లలో.. దొరికే పండ్లను తప్పక తినాలని నిపుణులు సూచిస్తారు. పండ్లలో మనకు మేలు చేసే విటమిన్లు, పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫోలిక్ యాసిడ్, సూక్ష్మపోషకాలు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. అయితే, ఆరోగ్యానికి మంచిదని పండ్లు అతిగా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా, అధిక కేలరీలు, ఫైబర్, గ్లూకోజ్ అధికంగా ఉండే పండ్లు తప్పుడు కలయికతో రోజులో తప్పుగా తీసుకుంటే, అది బరువు పెరగడానికి, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

# త్వరగా బరువు తగ్గుతారు..

లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోండి.. బరువు తగ్గాలనుకునే వారు, కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు.. లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోవాలని సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ఎ.ఎస్. రోహిణి పాటిల్, అన్నారు. మీ డైట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే.. బెర్రీలు, చెర్రీస్, యాపిల్స్, బేరి, దానిమ్మ వంటి పండ్లు తీసుకోండి. ఈ పండ్లు చక్కెరను రక్తప్రవాహంలోకి మరింత నెమ్మదిగా విడుదల చేస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, బరువు పెరగడానికి దోహదపడే స్పైక్‌లను నిరోధించడంలో సహాయపడతాయి.

ప్రొటీన్‌తో మిక్స్ చేసి తీసుకోండి.. మీరు పండ్లను సమతుల్యంగా, సంతృప్తికరంగా చేయడానికి, వాటిని ప్రొటీన్‌తో కలిపి తీసుకోవాలి. గ్రీక్ పెరుగు, కాటేజ్ చీజ్ పండ్లతో, నట్స్ వంటి ప్రొటీన్ రిచ్ ఫుడ్స్‌తో పండ్లు తీసుకుంటే.. ఆకలి కంట్రోల్‌లో ఉంటుంది, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.

ఖాళీ కడుపుతో తినొద్దు.. పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉన్నా.. వాటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నివారించడానికి, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు తృణధాన్యాలు కలిగి ఉన్న సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తినండి. పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినా, వీటిలో సహజ చక్కెరలు, కేలరీలు అధికంగా ఉంటాయి. మీరు బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, పోర్షన్ కంట్రోల్‌లో ఉంచుకోండి. సిఫార్సు చేయబడిన సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి, రోజంతా వివిధ రకాల పండ్లను ఆస్వాదించండి.

పండ్లు మీదే ఆదారపడకండి.. మీ డైట్‌లో కేవలం పండ్లు మాత్రమే తీసుకుంటే ఆరోగ్యానికి హాని జరుగుతుంది. అదనపు పోషకాలు, ఫైబర్ కోసం మీ భోజనంలో చేర్చుకోండి. ముక్కలు చేసిన పండ్లను సలాడ్‌లకు జోడించండి, స్మూతీస్‌లో కలపండి, తృణధాన్యాలు లేదా వోట్మీల్ కోసం టాపింగ్స్‌గా ఉపయోగించండి.






# ఎక్సర్‌సైజ్ తర్వాత స్నానం చేస్తున్నారా.. ఈ టిప్స్ మీకోసమే..



చెమటలు కక్కే వర్కౌట్ చేశాక చాలా మంది ఏంచక్కా స్నానం చేస్తారు. దీంతో హ్యాపీగా రిలాక్స్ అయినట్లుగా ఫీల్ అవుతారు. జిమ్ వెళ్ళి వచ్చాక స్నానం చేస్తే బాడీ పెయిన్స్ కూడా తగ్గుతాయి. మరి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.


వర్కౌట్ తర్వాత.. ఫుల్ బాడీ వర్కౌట్ తర్వాత చల్లని, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల బాడీ త్వరగా రికవరీ అవుతుంది. మనం జిమ్‌కి వెళ్ళినా, ఇంట్లోనే వర్కౌట్ చేసినా.. కండరాల్లో మార్పులు వస్తాయి. నొప్పులు కూడా ఉంటాయి. అయితే ఈ సమస్యల్ని తగ్గించేందుకు వర్కౌట్ తర్వాత రెస్ట్ అవసరం. స్నానం చేస్తే ఆ విశ్రాంతి మీకు లభిస్తుంది.

చెమట దూరం.. అయితే, వర్కౌట్ చేసినప్పుడు చాలా మంది చెమటలు పట్టి ఇబ్బందిగా ఫీల్ అవుతారు. అలాంటప్పుడు ఆ సమస్యని దూరం చేసేందుకు, చర్మ సమస్యలు దూరమవ్వడానికి స్నానం చేయడం మంచిది. స్నానం చేస్తే శారీరకంగా, మానసిక రిలాక్స్ అవుతుంది. హ్యాపీగా నిద్రపడుతుంది.

ఐస్ బాత్.. వర్కౌట్ తర్వాత ఐస్ బాత్ చేయడం చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల నొప్పులు తగ్గుతాయి. శరీరంలో మంటను తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగ్గా చేస్తుంది. దీంతో నొప్పులు తగ్గిపోతాయి. వర్కౌట్ చేసినప్పుడు అయిన గాయాలు, కాళ్ళు, చేతుల నొప్పుల నుంచి ఐస్ బాత్ హెల్ప్ చేస్తుంది. అయితే, మన దేశంలో ఇంకా ఐస్ బాత్ గురించి ఎవరికీ తెలియదు. దీనిని మీరు ట్రై చేయాలంటే ముందుగా డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వాలి.



వేడినీటితో స్నానం.. ఇక వర్కౌట్ తర్వాత వేడి నీటితో స్నానం చేస్తే లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. గోరువెచ్చని నీరు కండరాలు, కీళ్ళ నొప్పులని తగ్గిస్తుంది. రక్తప్రసరణని మెరుగ్గా చేస్తుంది. అలాగే కండరాలకి అవసరమైన ఆక్సీజన్ లభిస్తుంది. ఇవే కాకుండా వేడి నీటితో స్నానం చేస్తే బీపి తగ్గుతుంది.




నష్టాలు.. వేడి నీటితో స్నానం చేస్తే శరీరంలో మంట తగ్గదు. వాపులు పెరుగుతాయి. వేడి నీటితో స్నానం చేస్తే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. గుండె జబ్బులు ఉన్నవారికి అస్సలు మంచిది కాదు. కాబట్టి, ముందుగా అసలు ఏ నీటితో స్నానం చేయాలనేది మీ డాక్టర్‌ని కలిసి కనుక్కోవడం మంచిది.

# కొవ్వులు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయ్..







మీరు తినాల్సిన ఫుడ్స్ ఇవే..! కొవ్వు.. అనగానే మన ఆరోగ్యానికి చెడు చేస్తుంది, అనే అలోచనలో ఉంటాం. అయితే, శరీరం కొవ్వును ఒక ఇంధనంలా ఉపయోగించుకుం టుంది. కొవ్వు చర్మం అడుగున, అవయవాల్లోనూ, ప్రతీ కణం చుట్టూరా కొవ్వు కణజాలం స్టోర్ అయి ఉంటుంది. మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ ఉంటుంది. జీవక్రియలకు ఊతమిచ్చే ఎన్నెన్నో హార్మోన్ల ఉత్పత్తిని కొవ్వు ప్రేరేపిస్తుంది. కణ నిర్మాణం కొవ్వులో కరిగే విటమిన్ల శోషణలో కొవ్వు కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, మన డైట్ సరిపడా ఫ్యాట్స్ కూడా తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఇది మితిమీరితేనే అనర్థాలకు దారితీస్తుంది.

కొవ్వులో రకాలు.. సంతృప్త కొవ్వులు.. ఈ కొవ్వులు సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ఘనరూపంలో ఉంటాయి. ఇవి ఎక్కువగా మాంసం, పాలు వంటి జంతు ఉత్పత్తులలో, కొబ్బరి నూనె, పామాయిల్ నూనెలో కనిపిస్తాయి. సంతృప్త కొవ్వులను మితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె సమస్యల ముప్పును పెంచుతుంది.

మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. ఈ కొవ్వులు గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉంటాయి. ఆలివ్ నూనె, అవకాడోలు, నట్స్‌లో ఇవి కనిపిస్తాయి. ఈ కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి హెల్తీ ఫ్యాట్స్, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మన డేట్‌లో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. వీటిలో ఒమేగా -3, ఒమేగా -6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కూరగాయల నూనెలు, నట్స్‌లో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ట్రాన్స్ ఫ్యాట్స్.. ఇవి హైడ్రోజనేషన్ అనే ప్రక్రియ ద్వారా కృత్రిమంగా ఏర్పడే కొవ్వులు. ఇవి కొన్ని ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫ్రైడ్ ఫుడ్స్‌లో కనిపిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ ఆరోగ్యానికి హాని చేస్తాయని, గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. వీటికి దూరంగా ఉండటమే మేలు అని సూచిస్తున్నారు. శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మన ఆహారంలో సంతృప్త, ట్రాన్స్‌ఫ్యాట్‌లను మితంగా తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. చాలా వరకు అసంతృప్త కొవ్వులను తీసుకోవాలని అంటున్నారు.

ఒక రోజులో ఎంత ఫ్యాట్ తీసుకోవచ్చు.. ఎంత కొవ్వు తీసుకోవాలనేది.. వ్యక్తిగత ఆహార అవసరాలుపై ఆధారపడి ఉంటుంది. మీ రోజువారి కేలరీ ఇన్‌టేక్‌లో 20-35 శాతం వరకు ఫ్యాట్స్ ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను తగ్గించి.. మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలి. ఉదాహరణకు, మీరు 2,000 కేలరీల ఆహారం తీసుకుంటే, మీరు దాదాపు 40-55 గ్రాముల కొవ్వును తీసుకోవచ్చు.

ఇవి బెస్ట్ ఆప్షన్.. అవకాడోలు, నట్స్, విత్తనాలు,కొవ్వు చేపలు (సాల్మన్, మాకేరెల్, సార్డినెస్) వంటి అసంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉన్న నూనెలను వంట చేయడానికి, డ్రెస్సింగ్ కోసం ఉపయోగించండి.

పోర్షన్ కంట్రోల్ చేయండి.. ఫ్యాట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీని దృష్టిలో ఉంచుకుని మితంగా తీసుకుంటేనే మేలు. సిఫార్సు చేసి సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి ఉండండి. ఆహారంలో సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను పరిమితం చేయండి. వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండండి.

ఎక్కువగా తింటే.. ప్రమాదమే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఆహారంలో కొవ్వు ఎక్కువగా తీసుకుంటే.. ఊబకాయం, గుండె సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొవ్వు ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్, అలాగే లివర్ సమస్యలపై ప్రభావం చూపే గట్ ఆరోగ్యం, జీవక్రియను కూడా ప్రభావితం అవుతుంది.

# అదరగొట్టిన ఎస్బీఐ..
# భారీగా పెరిగిన లాభాలు..

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యూ3 ఫలితాల్ని ప్రకటించింది. నికర లాభం ఏకంగా 84 శాతానికిపైగా పెరిగింది. ఆదాయం కూడా పెరిగింది. అయితే ఇదే సమయంలో ఎస్బీఐ మంచి ఫలితాలు నమోదు చేసినప్పటికీ.. స్టాక్ ధర మాత్రం పడిపోయింది. గత కొద్ది రోజులుగా కూడా ఈ షేర్ ధర పతనమైంది.

దేశంలోని దిగ్గజ కంపెనీలు వరుసగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని ప్రకటిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ కంపెనీలు ఫలితాల్ని వెల్లడించగా.. తర్వాత బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు



కూడా ఫలితాల్ని వెల్లడించాయి. తాజాగా దేశంలోని ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. ఎస్బీఐ కూడా అక్టోబర్- డిసెంబర్ క్వార్టర్ ఫలితాల్ని విడుదల చేసింది. క్యూ3లో ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 84.32 శాతం పెరిగి రూ. 16,891 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఈ సమయంలో లాభం కేవలం రూ. 9,164 కోట్లుగానే ఉండేది. దీంతో ఈసారి భారీగా పెరిగిందని చెప్పొచ్చు. ఈ లాభం.. అంచనాల్ని మించింది.

ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ. 41,446 కోట్లుగా వచ్చింది. ఏడాది కిందట ఇదే సమయంలో వడ్డీ ఆదాయం రూ. 39,816 కోట్లుగా ఉంది. మరోవైపు టాక్స్ తర్వాత లాభం రూ. 16,891 కోట్లుగా వచ్చింది. ఇక్కడ అంచనాల్ని తప్పినట్లు తెలుస్తోంది. ఇక బ్యాంకు.. ఉద్యోగులపై వెచ్చించే ఖర్చులు 17 శాతం తగ్గి రూ. 16,074 కోట్లకు చేరింది. ఎస్బీఐ డొమెస్టిక్ లోన్స్ 14.06 శాతం మేర పెరిగాయి. ఏడాది కిందటి నుంచి పోలిస్తే ఇలా ఉండగా.. కిందటి త్రైమాసికం అంటే జులై- సెప్టెంబర్ త్రైమాసికం ఫలితాలతో చూస్తే లాభం 8 శాతం తగ్గడం గమనార్హం. ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 10 శాతం పెరిగి రూ. 1.17 లక్షల కోట్లుగా ఉంది.

ఎస్బీఐ ఈ సమయంలో మంచి ఫలితాలే నమోదు చేసినప్పటికీ.. మరోవైపు స్టాక్ నెగెటివ్‌లో ట్రేడవుతోంది. కిందటి సెషన్లో రూ. 766.05 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలో స్వల్ప లాభాల్లోనే ట్రేడయినప్పటికీ తర్వాత మార్కెట్లు నష్టపోతున్న క్రమంలో.. మరోవైపు ఫలితాల నేపథ్యంలో ఈ స్టాక్ పడిపోతూ వచ్చింది. ప్రస్తుతం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎస్బీఐ షేర్ ధర 1.75 శాతం నష్టంతో రూ. 752.65 వద్ద ఉంది. ఇంట్రాడేలో రూ. 751.05 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 912 గా ఉంది. బ్యాంక్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 6.72 లక్షల కోట్లుగా ఉంది. ఈ బ్యాంక్ స్టాక్.. గత5 రోజులు, నెల, 6 నెలల సమయంలో చూస్తే ప్రతికూల ఫలితాల్నే అందిస్తోంది. ఏడాదిలో మాత్రం 15 శాతం పెరగ్గా.. ఐదేళ్లలో చూస్తే 130 శాతానికిపైగా పుంజుకుంది.



# బడ్జెట్ తర్వాత కూడా..
# సుకన్య వంటి పథకాల్లో పెట్టుబడి పెట్టాలా?

2025: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2025లో ఆదాయపు పన్నులకు సంబంధించి సంచలన నిర్ణయం తీసుకుంది. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది. దీంతో కొత్త పన్ను విధానంలోకి మారతారు. యూనియన్ బడ్జెట్ 2025లో కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. రూ.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించారు. ఈ నిర్ణయం మరింత మంది ట్యాక్స్ పేయర్లు పాత పన్ను విధానం నుంచి కొత్త పన్ను విధానంలోకి మారేందుకు ప్రోత్సహిస్తుంది. అయితే, పాత పన్ను విధానంలో ఉంటే వివిధ పన్ను మినహాయింపులు, డిడక్షన్లు కొత్త విధానంలో ఉండవు. అయినప్పటికీ రూ.12 లక్షల వరకు రిబేట్, స్టాండర్డ్ డిడక్షన్ కల్పించడం గమనార్హం. దీంతో 97 శాతం మంది ట్యాక్స్ పేయర్లు కొత్త విధానంలోకి మారే అవకాశం ఉందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ ఇటీవలే వెల్లడించారు. సాధారణంగా సెక్షన్ 80సీ ద్వారా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వంటి పెట్టుబడులపై రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంటుంది. అలాగే సెక్షన్ 80డీ ద్వారా ఆరోగ్య బీమాపై గరిష్ఠంగా రూ.50 లక్షల మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80సీసీసీ ద్వారా పెన్షన్ ఫండ్ కంట్రిబ్యూషన్‌పై ట్యాక్స్ డిడక్షన్స్ ఉంటాయి. హెమ్ లోన్ వడ్డీ, హెచ్‌ఆర్‌ఏ మినహాయింపులు వంటివి పాత పన్ను విధానంలో ఉంటాయి. కానీ, కొత్త పన్ను విధానంలో ఇవేవీ ఉండవు. చిన్న మొత్తాల పొదుపు పథకాలైన పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, ఈఎల్ఎస్ఎస్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్న ట్యాక్స్ పేయర్లకు ఎలాంటి ప్రోత్సాహకాలు కల్పించే పాత పన్ను విధానంలో కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ స్కీమ్స్ అన్నీ సెక్షన్ 80సీ కిందకు వస్తాయి. రూ.1.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. 2020లో కొత్త పన్ను విధానం ప్రవేశపెట్టినప్పటి నుంచి చూసుకుంటే పాత విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ, కొత్త విధానంలోకి మారిన వారికి ప్రతి ఏడాది భారీ ఊరట కల్పిస్తున్నారు. పన్ను శ్లాబుల్లో మార్పులు, ట్యాక్స్ మినహాయింపుల పెంపు వంటివి ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ 2025 తర్వాత కూడా చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులు కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై చాలా మంది ట్యాక్స్ పేయర్లు ఆయోమయంలో పడ్డారు. చాలా మంది కొత్త పన్ను విధానంలోకి మారిన తర్వాత పెట్టుబడులు పెట్టడం మానేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఆర్థిక నిపుణులు పలు విషయాలు వెల్లడించారు. ట్యాక్స్ సేవింగ్ ప్రయోజనాలు లేనప్పటికీ ఆయా పథకాల్లో పెట్టుబడులు కొనసాగించాలని చెబుతున్నారు. ఈ పొదుపు పథకాలను ఎంచుకోవడం కేవలం పన్ను ఆదా కోసం మాత్రమే ఉండకూడదంటు న్నారు. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ఇప్పటికీ సురక్షితమైన, స్థిరమైన రిటర్నులు అందిస్తాయని గుర్తు చేశారు.

బడ్జెట్ తర్వాత ట్యాక్స్ పేయర్లకు తమ పెట్టుబడి నిర్ణయాలపై మరింత సౌలభ్యం ఏర్పడిందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ట్యాక్సే సేవింగ్ పథకాలే కాకుండా ఇతర పొదుపు పథకాలను ఎంచుకునేందుకు అవకాశం లభించిందని, తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవచ్చంటున్నారు. దీంతో ట్యాక్స్ సేవింగ్ స్కీమ్స్ ఈఎల్ఎస్ఎస్ వంటి మూడేళ్ల లాకిన్ పీరియడ్ లేదా 15 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉన్న పీపీఎఫ్ కాకుండా ఇతర పథకాలనూ ఎంచుకోవచ్చని చెబుతున్నారు. ఏదైనా ట్యాక్స్ బెనిఫిట్స్ కోసమే ఆలోచించకూడదని, ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుడులను కొనసాగించాలంటున్నారు.

## నైపుణ్యం, వికేంద్రీకరణ, వ్యాపార సామర్థ్యాల
# పెంపుపై దృష్టి పెట్టండి

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్
- ఘనంగా మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025




**హైదరాబాద్,** నైపుణ్యం, వికేంద్రీకరణ, వ్యాపార సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం (ఐ అండ్ సీ), సమా చార సాంకేతికత (ఐటీ) విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల (జీసీసీ) వృద్ధి కోసం ప్రభుత్వంతో వ్యాపార ప్రముఖులు చర్చించేందుకు హైదరాబాద్‌లోని షెరటన్ హెటల్‌లో మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025 నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్ కు అధ్యక్షత వహించిన జయేశ్ మాట్లాడుతూ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఆర్థిక వృద్ధికి మూలమ న్నారు. ఇవి మా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన వృద్ధి శక్తిగా మారాయన్నారు. ఇటీవల బడ్జెట్‌లో జాతీయ స్థాయిలో దీనిపై ఒక విధానం అమలు చేయను న్నట్లు వెల్లడించామన్నారు. హైదరాబాద్ అన్ని వృద్ధి ప్రమాణాలలో దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. దీనికి గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల సహకారం ఎంతో ఉందని చెప్పారు. వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టైర్-2 సిటీల పాలసీ ద్వారా హైదరాబాద్ వెలుపల కంపెనీలు ఏర్పాటు చేస్తే ప్రోత్సాహ కాలు అందిస్తున్నట్టు తెలిపారు. తూర్పు హైదరాబాద్‌లోని మేడ్చల్, దక్షిణ హైదరాబా ద్‌లోని మల్లంపేట ప్రాంతాలను ప్రస్తా విస్తూ..ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. వ్యాపార సంస్థలు తమ ఉద్యోగులను ఈ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మూవ్ ఇన్ సింక్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో దీపేశ్ అగర్వాల్ మాట్లాడుతూ 2030 నాటికి భారతీయ గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల మార్కెట్ 100 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. ఇప్పటికే 30 శాతం పైగా గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఇతర నగరాల కంటే హైదరాబా ద్‌ను ప్రాధాన్యతగా ఎంచుకున్నాయని తెలిపారు. హ్యూమనైజ్ వ్యవస్థాపకుడు, సీఈవో జగదీష్ మిత్ర మాట్లాడుతూ 2030 నాటికి 2,400 గ్లోబల్ కెపాసిటీ సెంటర్లకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనున్నదని తెలిపా రు. ఇప్పటికే గ్లోబల్ కెపాసిటీ సెంటర్లకు ముఖ్యమైన ఇన్నోవేషన్ హబ్‌గా మారింద న్నారు. హ్యూమనైజ్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో జగదీష్ మిత్ర, లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ ఇండియా సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ శిరీషా ఓరుగంటి మధ్య ఫైర్‌సైడ్ చాట్ జరిగింది. భారతదేశం లోని వ్యాపారా లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ పాత్రపై చర్చించారు. ఈ చర్చలో ఎవర్నార్త్ హెల్త్ సర్వీసెస్ ఇండియా మేనేజిం గ్ డైరెక్టర్ అశోక్ వెంకటాచలం, జీసీసీ సైట్ లీడర్, కెన్వ్యూ సొల్యూషన్స్ ఇండియా జీసీసీ వీపీ, మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ పునేయాని, కార్లైన్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రకాశ్ దేవరకొండ, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ వీపీ, మేనేజింగ్ డైరెక్టర్ హరికృష్ణ వర్మ నడింపల్లి, హ్యూమ నైజ్ సహ వ్యవస్థాపకుడు రాజారాయ్ పాల్గొన్నారు.

# పనామా కాలువపై అమెరికాకు రాయితీ అంతా ఉత్తదే..

పనామా కాలువలో ప్రయాణించే అమెరికా నౌకలకు ఆ దేశం ఎలాంటి ఫీజు తీసుకోవడం లేదని చెబుతూ అగ్రరాజ్యం అమెరికా విదేశాంగ మంత్రి తాజాగా పోస్ట్ పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అదేమీ లేదని.. తాను అమెరికాకు ఎలాంటి రాయితీ కల్పించలేదంటూ తాజాగా పనామా కెనాల్ అథారిటీ సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అగ్రరాజ్యం అమెరికాకు చెందిన యుద్ధ నౌకలు.. పనామా కాలువపై నుంచి ప్రయాణిస్తే ఎలాంటి ఫీజును తీసుకోమని ఆ దేశం చెప్పిందంటూ యూఎస్ తాజాగా ప్రకటించింది. ముఖ్యంగా అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలుపగా.. ఇదంతా నిజమేనంటూ అమెరికా విదేశాంగ కూడా ధ్రువీకరించింది. కానీ దీనిపై తాజాగా పనామా కెనాల్ అథారిటీ స్పందించింది. అలాంటిదేమీ లేదని.. తామేమీ అమెరికాకు రాయితీ కల్పించలేదని స్పష్టం



చేసింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ మరీ.. అమెరికా యుద్ధ నౌకలు పనామా కెనాల్‌పై ప్రయాణిస్తే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని వివరించింది. ఇందుకు ఆ దేశం కూడా ఒప్పుకుందని వెల్లడించింది. ఇది నిజమేనంటూ అమెరికా విదేశాంగ శాఖ కూడా క్లారిటీ ఇవ్వగా.. అంతా నిజమేనని భావించారు. కానీ తాజాగా ఇదంతా అబద్ధం అని.. పనామా కెనాల్ అథారిటీ తేల్చి చెప్పింది. పనామా అమెరికాతో ఎలాంటి ఒప్పందమూ చేసుకోలేదని వివరించింది.

ముఖ్యంగా పనామా కెనాల్ నిర్వహణ బాధ్యత తమవద్దే ఉంటుందని.. టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివన్ని తమ పరిధిలోకే వస్తాయని వెల్లడించింది. ఇప్పటి వరకు తాము పనామా కాలువకు సంబంధించిన ఎలాంటి సవరణలు చేయలేదని.. ముఖ్యంగా యూఎస్‌కు ఎలాంటి రాయితీ కల్పించలేదని ప్రకటించింది. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. అసలు అమెరికా ఇలా ఎందుకు చెప్పిందని ఆలోచిస్తున్నారు.

ప్రపంచ వాణిజ్యానికి ఎంతో కీలకం అయిన ఈ జల మార్గాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ఎన్నో ఏళ్లుగా కలలు కంటుకున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడే ఈ విషయాన్ని తెలిపిన అతడు.. మరోసారి అధికారం చేతిలోకి రావడంతో కలను సాధించుకోవాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం 51 మైళ్లు (82 కిలో మీటర్లు) కల్గిన ఈ పనామా కాలువ అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

అయితే ఈవారంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో లాటిన్ అమెరిగా దేశాల్లో పర్యటించబోతున్నారు. ఈ సందర్భం గానే కెనాల్‌పై చైనా నియంత్రణల్లో తక్షణమే మార్పులు తీసుకు రావాలని ఒత్తిడి చేయబో తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆ దేశం చర్యలు తీసుకోకపోతే తామే ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందని కూడా అమెరికా భావిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే రూబియో పనామా అధ్యక్షుడు జాస్‌రౌల్‌తో పాటు కాలువ నిర్వాహకుడు రికార్టే వాస్క్వేజ్ మోరేల్స్‌ను కలిశారు.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత..

సాధారణంగా కోళ్లను దొంగిలించే వాళ్లను చూస్తూనే ఉంటాం. అయితే ఇప్పుడు అమెరికాలో మాత్రం కోడి గుడ్లను దొంగతనం చేశారు. అది కూడా ఒకటో రెండో గుడ్లు కాదు.. ఏకంగా లక్ష గుడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. వినడానికి చాలా ఫన్నీగా ఉన్నా.. ఈ ఘటన నిజంగానే జరిగింది. ప్రస్తుతం అమెరికాలో గుడ్ల కొరత అక్కడి వారిని వేధిస్తుండగా.. కొందరు దాన్ని ఆసరాగా చేసుకుని.. లక్ష గుడ్లు చోరీ చేయడం తీవ్ర దుమారానికి కారణం అవుతోంది. అసలు అమెరికాలో గుడ్ల కొరత ఎందుకు వచ్చింది. ఈ దొంగతనం ఎలా జరిగింది అనేది ఈ స్టోరీలో చూద్దాం.

అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపో యిందని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే గుడ్లు దొంగతనం జరగడం గమనార్హం. ఏకంగా 1 లక్ష గుడ్లను దుండగులు ఎత్తుకెళ్లినట్లు తాజాగా పోలీసులకు ఫిర్యాదు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరత నెలకొనగా.. ఇప్పుడు ఏకంగా లక్ష గుడ్లు దొంగతనానికి గురి కావడం సంచలనంగా మారింది.

పెన్సిల్వేనియా రాష్ట్రంలోని గ్రీన్‌క్యాసెల్ నగరంలో ఉన్న పీట్ అండ్ గ్యారీస్ ఆర్గానిక్స్ ఎల్ఎల్‌సీ సంస్థకు చెందిన లక్ష గుడ్లు మాయం అయ్యాయి. రిటైల్ షాపులకు సరఫరా చేసేందుకు గుడ్లను లారీల్లో లోడ్ చేయగా.. ఆ లోడ్ నుంచి దొంగలు కోడి గుడ్లను ఎత్తుకెళ్లినట్లు సదరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. చోరీ అయిన గుడ్ల విలువ 40 వేల డాలర్లు అని.. అయితే ఇది మన భారత కరెన్సీలో దాదాపు రూ.35 లక్షలు ఉంటుందని తెలుస్తోంది.

గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరతతో అమెరికావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2 ఏళ్ల క్రితం డజన్ గుడ్లు ఒక డాలర్ అంటే మన కరెన్సీలో రూ.84 ఉండగా.. ఇప్పుడు అదే డజన్ గుడ్ల ధర ఏకంగా 7 డాలర్లు అంటే దాదాపు రూ.590 పలుకుతున్నట్లు చెబుతున్నారు. గుడ్ల కొరత కారణంగానే ఒక్కసారిగా వీటి ధర అమాంతం పెరిగిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక అమెరికాలో గుడ్ల ధరలు పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి బర్డ్‌ఫ్లూ కాగా.. మరొకటి పెరుగుతున్న గుడ్ల డిమాండ్. గత 2 ఏళ్లుగా అమెరికాలోని పలు ప్రాంతాల్లో క్రమంగా బర్డ్‌ఫ్లూ ప్రభావం



పెరుగుతూ వస్తోంది. గత దశాబ్దకాలంలోనే ఇంతటి భారీ స్థాయిలో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాపించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. గతనెలలో లూసియానా రాష్ట్రంలో మనుషులకు కూడా ఈ ప్రాణాంత కరమైన స్థాయిలో ఉండే బర్డ్‌ఫ్లూ వేరియంట్‌ను డాక్టర్లు కనుగొన్నారు. దీంతో పౌల్ట్రీ యజమానులు.. ప్రతి నెలా లక్షలాది కోళ్లను చంపేస్తున్నారు. 2022లో బర్డ్ ఫ్లూ కారణంగా 10.4 కోట్ల గుడ్లు పెట్టే కోళ్లు చనిపోయాయని యునైటెడ్ ఎగ్ ప్రొడ్యూసర్స్ వెల్లడించింది. ఇవే కాకుండా గతేడాది అక్టోబర్‌లో 29 లక్షల కోళ్లు చనిపోయాయని.. ఈ కారణంగానే అమెరికాలో ప్రస్తుతం గుడ్ల కొరత ఏర్పడినట్లు చెబుతున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ తినలేని అమెరికన్లు మొత్తం.. ఇప్పుడు గుడ్లు తినడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని.. అందుకే గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. గుడ్ల ధరలు భారీగా పెరుగుతుం డటంతో గుడ్లతో తయారు చేసే వంటకాల ధరలను కూడా రెస్టారెంట్లు, హెటళ్లు పెంచుతున్నాయి.

**అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపోయిందని అధికారులు వెల్లడించారు.**

# భారత్‌తో సంప్రదింపులపై పాక్ ప్రధాని సన్నాయినొక్కులు!

దేశ విభజన జరిగిన 75 ఏళ్లు గడిచినా.. ఇప్పటికీ కశ్మీర్ అంశం రగులుతూనే ఉంది. దాయాది పాకిస్థాన్.. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి భారత్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఈ కుట్రలను భారత్ తిప్పికొడుతూ.. పాక్ తీరును ఐరాస వంటి వేదికలపై ఎండగడుతోంది. కశ్మీర్‌లో అంగుళం భూమి కూడా వదులుకోబోమని... అది ఎప్పటికీ మా దేశంలో అంతర్భాగమేనని భారత్ కుండ బద్దలు కొడుతోంది. ఇందులో ఇతరుల జోక్యాన్ని సహించబోమని చెప్పింది. దాయాది పాకిస్థాన్ మరోసారి శాంతి మంత్రం వల్లించింది. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకో వాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. కానీ, ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పసన్నాయి నొక్కులు నొక్కింది. 'కశ్మీర్ సంఘీభావ దినం' సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశాల్లో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 ఆగస్టు 5 నాటి ఆలోచన నుంచి భారత్ బయటకు రావాలని కోరారు. అయితే, ఐరాసకు చేసిన వాగ్దానం నేరవేర్చుతూ కశ్మీర్ సహా అన్ని సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని షెహబాజ్ అన్నారు. పరోక్షంగా భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దును పాక్ ప్రధాని ప్రస్తావించడం గమనార్హం. 'కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికార హక్కు లభించే వరకు పాకిస్థాన్ దృఢమైన నైతిక, దౌత్య, రాజకీయ మద్దతును అందిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు, 'కశ్మీర్ సమస్యకు ఏకైక పరిష్కారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం ప్రకారం స్వయం నిర్ణయాధికార హక్కు మాత్రమే' అని కూడా ఆయన తెలిపారు.

# రెండు పౌర విమానాలు ఢీ..

అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా విమాన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవలే మూడు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలు ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో ప్రమాదం జరిగింది. సియాటెల్-టకోమా విమానాశ్రయంలో రెండు పౌర విమానాలు ఢీకొనగా.. అదృష్ట వశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టమూ సంభవించలేదు. కాకపోతే ఇందుకు సంబంధించిన వీడియో మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. అలాగే ప్రమాద సమయంలో రెండు విమానాల్లోనే పెద్ద ఎత్తున ప్రయాణికులు ఉండగా.. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఈమధ్య కాలంలో అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా విమాన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవలే మూడు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రెండు పౌర విమానాలు ఢీకొన్నాయి. విమానాశ్రయంలోనే ఈ ప్రమాదం సంభవించగా.. ఆ సమయంలో రెండు విమానాల్లోనూ పెద్ద ఎత్తునే ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అమెరికా వాషింగ్టన్‌లోని సియాటెల్ నగరంలో తాజాగా మరో విమాన ప్రమాదం జరిగింది. సియాటెల్-టకోమా అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం రోజు ఉదయం 10.17 గంటల సమయంలో డెల్టా ఎయిర్ లైన్స్, జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలు ప్రమాద వశాత్తు ఢీకొన్నాయి. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 విమానం 142 మంది ప్రయాణికులతో సియాటెల్ నుంచి మెక్సికోలోని ప్యూర్టో వల్లర్టాకు వెళ్లాల్సి ఉండగా రన్‌వేపై సిద్ధంగా ఉంది.

అదే సమయంలో జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం 172 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బందితో జపాన్‌లోని నరిటా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వచ్చి సియాటెల్‌లో ల్యాండ్ అయింది. ఈక్రమంలోనే టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న డెల్టా ఎయిర్ లైన్స్ విమానం తోక భాగాన్ని జపాన్ విమానం రెక్కలతో ఢీకొట్టింది. ప్రమాద విషయం గుర్తించిన రెండు విమానాల్లోని సిబ్బంది వెంటనే.. సదరు విమానాల నుంచి ప్రయాణికులను కిందకు దింపేశారు. అదృష్టవశాత్తు ఎలాంటి ఘోర ప్రమాదమూ జరగలేదు.

# సాయి పల్లవి డైరెక్షన్.. హీరో ఎవరో తెలుసా?




నేచురల్ బ్యూటీ సాయి పల్లవి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన సహజమైన నటన, అద్భుతమైన డ్యాన్స్ లతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. చేసింది తక్కువ సినిమాలే అయినా, తన పాత్రలతో ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసుకుంది. కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తూ, మిగతా హీరోయిన్ల కంటే తాను ప్రత్యేకమని చెప్పకనే చెప్పింది. అయితే కెమెరా ముందుండి యాక్టింగ్ చేయడంతో పాటుగా, మెగా ఫోన్ పట్టుకొని డైరెక్షన్ చేయాలని సాయి పల్లవి ఆశ పడుతోంది. అక్కినేని నాగచైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల చైతూ – సాయి పల్లవి ఓ ఫన్ చిట్ చాట్ నిర్వహించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా నెటిజన్లు అడిగిన తేప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా "ఎప్పుడైనా సినిమాలకు డైరెక్షన్ చేసే ఛాన్స్ ఉందా?" అనే ప్రశ్న సాయి పల్లవికి ఎదురైంది. దీనికి ఆమె 'నో' అని బదులిచ్చినప్పటికీ, పక్కనే ఉన్న చైతన్య అసలు విషయాన్ని బయటపెట్టారు.

"సాయి పల్లవి అబద్దం చెబుతోంది. గతంలో ఓ సందర్భంలో మేమిద్దరం మాట్లాడుకుంటున్నప్పుడు నేను ఇదే ప్రశ్న అడిగాను. అప్పుడు ఆమె ఏదో ఒక రోజు డైరెక్షన్ చేస్తానని నాతో చెప్పింది. అలానే నన్ను హీరోగా తీసుకుంటానని చెప్పింది" అని నాగచైతన్య చెప్పారు. దీనికి సాయి పల్లవి "అవును.. నాకు గుర్తుంది" అంటూ నవ్వేసింది. దీన్ని బట్టి భవిష్యత్తులో పల్లవి దర్శకత్వం వైపు అడుగులు వేస్తుందేమో అని అభిమానులు ఆలోచిస్తున్నారు. ఇండస్ట్రీలో లేడీ డైరెక్టర్స్ చాలా తక్కువ మందే ఉన్నారు కాబట్టి, సాయి పల్లవి వస్తే అక్కడ కూడా డామినేషన్ చూపిస్తుందని కామెంట్లు చేస్తున్నారు.

'లవ్ స్టోరీ' తర్వాత నాగచైతన్య, సాయి పల్లవి కలిసి నటించిన సినిమా 'తండేల్'. శుక్రవారం రిలీజైన ఈ చిత్రానికి హిట్ టాక్ వచ్చింది. దానికి తగ్గట్టుగానే ప్రపంచ వ్యాప్తంగా భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. దీంతో వీరిద్దరిది హిట్ కాంబినేషన్ గా మారిపోయింది. ఇందులో సత్య (బుజ్జితల్లి) అనే పాత్రలో సాయి పల్లవి కనిపించింది. ఆమె నటనకు ప్రశంసలు దక్కుతున్నాయి. చైతూతో అద్భుతమైన కెమిస్ట్రీ పంచుకుందని, డ్యాన్సులు ఇరగదీసిందని సినీ ప్రియుల నుంచి కామెంట్స్ వస్తున్నాయి. ఇక సాయి పల్లవి ప్రస్తుతం హిందీలో రణబీర్ కపూర్ తో కలిసి 'రామాయణం' సినిమా చేస్తోంది. దీంట్లో ఆమె సీత పాత్ర పోషిస్తోంది. అలానే 'ఏక్ దిన్' అనే మరో హిందీ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది.

# కావాలనే నెగెటివ్ పీఆర్ చేస్తున్నారు



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య తాజాగా 'తండేల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. చందూ మొండేటి దర్శకత్వంలో సాయి పల్లవితో కలిసి ఆయన నటించిన ఈ చిత్రానికి హిట్ టాక్ వచ్చింది. బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ లో చైతూ తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను షేర్ చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో నెగెటివ్ పీఆర్ యాక్టీవిటీపై చైతన్య షాకింగ్ కామెంట్స్ చేసారు.

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో నెగెటివిటీ బాగా పెరిగిపోయింది. ఎప్పుడూ ఎవరినో ఒకరిని టార్గెట్ చేస్తూ పోస్టులు పెడుతుండటం మనం చూస్తున్నాం. ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ఫ్లాట్ ఫామ్స్ ను మంచికి వాడడం కంటే.. చెడును ప్రచారం చేయడానికే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా సినీ ఇండస్ట్రీకి సంబంధించిన విషయాల్లో ఈ నెగెటివిటీ ఎక్కువగా కనిపిస్తోంది. ఒక హీరో అభిమానులు మరో హీరోపై విమర్శలు చేయడం.. వారి సినిమాలను తక్కువ చేసి మాట్లాడుతూ ఫ్యాన్ వార్స్ చేయడం అనేది నెట్టింట డైలీ రొటీన్ గా మారిపోయింది. అయితే టాలీవుడ్ లో కొంతమంది కావాలనే నెగెటివ్ పీఆర్ చేస్తున్నారని హీరో అక్కినేని నాగచైతన్య కీలక వ్యాఖ్యలు చేసారు.

'తండేల్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా నాగచైతన్య తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో పీఆర్ యాక్టివిటీపై స్పందించారు. "నేను పీఆర్ గేమ్‌లోకి చాలా లేట్ గా వచ్చాను. నేను సోషల్ మీడియాలో పెద్దగా యాక్టీవ్ గా ఉండను. నా ఓన్ బబుల్ లో బ్రతుకుతుంటాను. బయటకు వచ్చిన సినిమా షూటింగ్ చేసుకొని, ఆ తర్వాత మన లైఫ్ మనం చూసుకోవాలి అనే ధోరణిలో ఉంటాను. నాకు ఈ పాలిటిక్స్, హైప్ చేయడం.. ఇదంతా నాకు తెలియదు. నువ్వు ఉన్న బిజినెస్ లో ఎదగడానికి కొన్ని కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అందులో డౌటే లేదు. కానీ గత రెండేళ్లలో పీఆర్ అనేది నేను చాలా ఎక్కువ చూస్తున్నాను. నెలకు కనీసం రూ. 2 – 3 లక్షలు పీఆర్ మీద ఖర్చు పెట్టకపోతే, నువ్వొక స్టుపిడ్ అనుకునే విధంగా మారిపోయింది" అని అన్నారు.

"హానెస్ట్ గా చెప్పాలంటే సినిమా రిలీజ్ టైంలో పీఆర్ మీద తప్పకుండా ఖర్చు పెట్టాలి.. బూస్ట్ చేసుకోవాలి. సినిమాపై పాజిటివిటీ స్ప్రెడ్ చేసుకోవాలి. 'తండేల్' సినిమా కోసం ఏడాదిన్నర రెండేళ్లు చాలా కష్టపడ్డాను. దానికి తగ్గట్టుగా పీఆర్ సరిగా చేయకపోతే, సినిమా దెబ్బతింటుంది అనే విషంగా మార్కెట్ పరిస్థితులు మారిపోయాయి. అప్పట్లో సినిమా 100, 200, 300 రోజులు ఆడేది. కానీ ఈరోజుల్లో ఒక సినిమా సక్సెస్ అయితే రెండు వారాలు మాత్రమే ఆడుతుంది. ఆ తర్వాత నెల రోజుల్లో ఓటీటీ ఫ్లాట్ ఫామ్ లోకి వచ్చేస్తుంది. అందుకే మొదటి రెండు వారాల్లోనే జనాలను థియేటర్లకు రప్పించి మంచి కలెక్షన్స్ రాబట్టడానికి సినిమాకి ఆ బూస్టింగ్ ఇవ్వాలి. ఇంతవరకూ ఇబ్బంది లేదు. ప్రపంచమంతా అలానే పనిచేస్తోంది కాబట్టి, సమస్య లేదు"

"కానీ కొంతమంది నెగెటివ్ పీఆర్ చేస్తారు. కావాలని పక్కనోడిని తొక్కేయడానికి చేయాల్సిన పాలిటిక్స్, మ్యానిప్యులేషన్స్ అన్నీ చేస్తారు. అలాంటి పీఆర్ నాకు అర్థం కాదు. అది చాలా బాధాకరం. అలా చేయడం తప్పని నేను భావిస్తాను. ఆ డబ్బులు, ఎఫర్ట్స్ మీ ఎదుగుదల మీద పెట్టుకోండి.. ప్రశాంతంగా ఫ్యామిలీతో కలిసి హాలిడేకి వెళ్ళండి.. ఏదైనా సినిమాకి సంబంధించిన కోర్సు నేర్చుకోండి. మీ మీద మీరు ఖర్చు పెట్టుకోండి. నాకు అన్నీ ఉన్నాయని అనుకుంటే, ఛారిటీకి ఖర్చుపెట్టండి. అంతేకానీ అవతలి వాళ్ళని కిందికి తొక్కేయడానికి నెగెటివ్ పీఆర్ చేయడం ఎందుకు?. అది మంచిది కాదు" అని నాగచైతన్య అన్నారు. తన పీఆర్ టీమ్ మాత్రం నెగెటివ్ ప్రచారం చేయదని చెప్పుకొచ్చారు.

# నవ్వుకు అర్థమేంటో?

సుకుమార్ పుష్ప 3 కోసం మంచి లైన్‌ను రెడీ చేసుకున్నాడు. పుష్ప 2లో సీఎం మార్పు, షెకావత్‌తో ఘర్షణ వంటి ఫ్లాట్ మీద నడిపించాడు సుకుమార్. ఎక్కువగా ఫ్యామిలీ ఎమోషన్స్‌కి కూడా వెళ్లలేదు. చూస్తుంటూ మూడో పార్టులో ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కువగా ఉండేలా కనిపిస్తోంది. ఇక పుష్ప 2లో చివర్లో బాంబ్ పేలడం, ఆ పేల్చిన వ్యక్తి ఎవరు? అన్నది సస్పెన్స్‌గా మెయింటైన్ చేయించడం.. ఇవన్నీ లాంగ్ షాట్‌లో చూపించడం జరిగింది.

పెళ్లి మండపంలో బాంబ్ పేలింది.. కానీ ఎవరు చనిపోయి ఉంటారు? అన్నది మాత్రం క్లారిటీ లేదు. అలానే మంటల్లో షెకావత్ కాలిపోయి చనిపోయాడని కూడా చెప్పలేం. అవి కూడా లాంగ్ షాట్‌లోనే చూపించాడు సుకుమార్. ఇదే విషయాన్ని పరుచూరి గోపాలకృష్ణ మన దర్శకుడు సుకుమార్‌తో అన్నాడట. దానికి సుకుమార్ నవ్వేశాడట. అంటే షెకావత్ పాత్ర మూడో పార్టులో ఉంటుందని అనుకోవచ్చన్న మాట. పుష్ప 2లో హీరోనే ప్రతినాయకుడు అన్నట్టుగా పరుచూరి గోపాలకృష్ణ అన్నాడట. ధర్మాన్ని పాటించే హీరో సారీ చెబితే ఆడియెన్స్ అంగీకరించరని, కానీ ఇక్కడ మాత్రం పుష్ప రాజ్ లాంటి వాడు చెబితే ప్రేక్షకుడు అంగీకరిస్తాడని పరుచూరి గోపాలకృష్ణ అన్నాడు. చిన్నాయన సెంటిమెంట్ బాగా వర్కౌట్ అయిందని అన్నాడు. రష్మిక పాత్ర బాగుందని, ఆర్ఆర్, పాటలు బాగా సెట్ అయ్యాయ్ అని మెచ్చుకున్నాడు. మరి పుష్ప 3 అయితే ఇప్పట్లో రాదన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ చిల్ అవుతున్నాడు. రామ్ చరణ్ మూవీ కోసం కథ, స్క్రిప్ట్ రెడీ చేయాల్సి ఉంది. దానికి కావాల్సినంత టైం దొరికింది. ఎందుకంటే ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు ప్రాజెక్ట్ నడుస్తోంది. ఇది పూర్తయ్యే లోపు సుకుమార్ తన కొత్త కథను వండేస్తాడేమో చూడాలి. రామ్ చరణ్‌తో సుకుమార్ మూవీ పూర్తి అయిన తరువాతే పుష్ప మూడో పార్ట్ పనులు ప్రారంభం అవుతాయని తెలుస్తోంది. అంతలోపు అల్లు అర్జున్ సైతం త్రివిక్రమ్ ప్రాజెక్ట్ ఫినిష్ చేసుకుని రెడీగా ఉంటాడు.



# త్వరలోనే రిలీజ్ చేస్తాం..



తండేల్ సినిమాకు ప్రస్తుతం ఫుల్ పాజిటివ్ ఇమేజ్ వచ్చేసింది. ఆడియెన్స్ నుంచి మంచి మౌత్ టాక్‌ను సంపాదించుకుంది. దీంతో ఈ వీకెండ్ మొత్తం బుక్ మై షోలో తండేల్ హంగామానే కనిపించేలా ఉంది. ఇప్పటికే బుకింగ్స్ ఊపందుకున్నాయి. బుక్ మై షోలో మొత్తం ఆరెంజ్‌గా మారిపోయింది. తండేల్ చూసిన వారు బుజ్జి తల్లి డిఫరెంట్ వర్షెన్స్ చూసి ఫిదా అవుతున్నారు. దీనిపై దేవీ శ్రీ ప్రసాద్ రియాక్ట్ అవుతున్నాడు.

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ మూవీకి మంచి టాక్ వచ్చింది. ఫిబ్రవరి 7న రిలీజ్ అయిన ఈ మూవీకి ఇప్పుడు మౌత్ టాక్ బాగా కలిసి వచ్చింది. పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్‌కి బుకింగ్స్ పెరిగాయి. శని, ఆదివారాల్లో తండేల్ హంగామానే కనిపిస్తోంది. తండేల్ టికెట్లు గంటగంటకి తెగుతూనే ఉన్నాయి. ఇక ఈ మూవీకి మంచి టాక్ రావడంతో నాగ చైతన్య, చందూ మొండేటి, బన్నీ వాస్, అల్లు అరవింద్, దేవీ శ్రీ ప్రసాద్ వంటి వారు మీడియా ముందు మాట్లాడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఇక దేవీ శ్రీ ప్రసాద్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, పాటలు తండేల్ సక్సెస్‌లో ఎంతటి ప్రధాన పాత్రను పోషించాయో చెప్పాల్సిన పని లేదు. ఈ మూవీకి సెకండ్ హీరో దేవీ శ్రీ ప్రసాద్ అని ఏకంగా అల్లు అరవింద్ చెప్పేశాడు. కానీ దేవీ శ్రీ ప్రసాద్ ఈ క్రెడిట్స్ అంతా కూడా చందూ మొండేటికే దక్కుతాయని అంటున్నాడు. నాగ చైతన్య మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ దేవీ శ్రీ ప్రసాద్ ఆర్ఆర్, పాటల గురించే చెబుతున్నారని అన్నాడు. బుజ్జి తల్లి స్యాడ్ వర్షెన్, ఫీమేల్ వర్షెన్‌లకు ఆడియెన్స్ నిజంగానే ఫిదా అయ్యారు. వీటిపై దేవీ శ్రీ ప్రసాద్ స్పందించాడు. తండేల్ సినిమాకు ఇంత మంచి రెస్పాన్స్ ఇస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ తెలిపాడు డీఎస్పీ. పాటల్ని అందరూ మెచ్చుకుంటున్నారని, ఆర్ఆర్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారని తెలిపాడు. సినిమాలో బుజ్జి తల్లి ఫీమేల్ వర్షెన్, స్యాడ్ వర్షెన్, ఇంకో చిన్న బిట్ సాంగ్ బాగుందని, వాటిని రిలీజ్ చేయండని అంతా డిమాండ్ చేస్తున్నారని చెప్పుకొచ్చాడు. త్వరలోనే ఒక్కొక్కటిగా వాటిని రిలీజ్ చేస్తామని దేవీ శ్రీ ప్రసాద్ తెలిపాడు.

తండేల్ సినిమాకు మొదటి రోజు 21 కోట్ల గ్రాస్ వచ్చిందని మేకర్లు ప్రకటించారు. కానీ ట్రేడ్ వర్గాలు మాత్రం 15 కోట్ల గ్రాస్ వరకు వచ్చిందని అంటున్నారు. ఎలా చూసినా కూడా తండేల్ మాత్రం నాగ చైతన్య కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ ఇచ్చిన చిత్రంగా నిలిచింది.

# అదొక న్యూక్లియర్ బాంబ్..



పవర్ స్టార్ అభిమానులు, జన సైనికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఎస్.థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇదొక పీరియడ్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా. ఇందులో పవన్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ గా కనిపించను న్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్ విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత సినిమా నుంచి ఎలాంటి కంటెంట్ బయటకు రాలేదు కానీ.. థమన్ మాత్రం అప్పుడప్పుడు సినిమాకి సంబంధించిన విశేషాలను పంచుకుంటూ వస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో OG గురించి హైప్ ఎక్కించే మాటలు మాట్లాడారు.

"ఓజీ సినిమా రిలీజయ్యే సమయానికి నేను గడ్డం మీసాలు పెంచుకుంటాను.. ఎందుకంటే తిప్పడానికి. సినిమా ఎప్పుడు వచ్చినా సరే, అదొక బాంబ్.. న్యూక్లియర్ బాంబ్. సినిమా డిలే అయ్యేకొద్దీ, పాటలను కూడా అప్గ్రేడ్ చేసుకుంటూ వస్తున్నాం. బెటర్ మెంట్ కోసం ఆల్రెడీ చేసిన పాటల మీద మళ్ళీ వర్క్ చేస్తున్నాం.. అప్డేడేట్ వెర్షన్ చేస్తున్నాం. డైరెక్టర్ కూడా సేమ్ ఏజ్ కావడంతో ఇద్దరికీ వేవ్ లెన్త్ కుదిరింది. డిప్యూటీ సీఎంకి ఎలాంటి మ్యూజిక్ చేయాలని, సినిమాని ఒక లెవల్ లో దింపాలని ఆలోచిస్తుంటాం. ఓజీ తప్పకుండా ఒక మ్యాజికల్" అని థమన్ అన్నారు.

"ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ ని ఎలా చూడాలని అనుకుంటున్నారో ఈ సినిమాలో అలా చూస్తారు. తెలుగు నుంచి ఇప్పటి వరకూ ప్రాపర్ గ్యాంగ్ స్టర్ ఫిలిం రాలేదు. 'లియో' 'జైలర్' 'బీస్ట్' లాంటి ఎన్నో సినిమాలు చూసాం. జనాలు అలాంటి చిత్రాలను టాలీవుడ్ నుంచి కోరుకుంటున్నారు. వాటన్నిటికీ OG బిగ్గెస్ట్ ఆన్సర్ ఇస్తుంది" అని థమన్ చెప్పుకొచ్చారు. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని హామీ ఇచ్చారు. గతంలోనూ ఆయన ఈ సినిమా గురించి ఇలాంటి వ్యాఖ్యలే చేసారు. మీసం తిప్పి మరీ చెప్తున్నా.. OG వచ్చినప్పుడు మనం ఏంటనేది తమిళవాళ్లకి తెలుస్తుందని ఓ ఇంటర్వ్యూలో అన్నారు.

# ఇలా మారిపోయింది ఏంటి?..

సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు, బీజేపీ ప్రతినిధి కుష్బూ ప్రస్తుతం తన ఫోటోతో నెట్టింట్లో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. తాజాగా ఆమె పెట్టిన ట్వీట్ కంటే వదిలిన ఫోటోనే ఎక్కువగా వైరల్ అవుతోంది. కుష్బూకి ప్రస్తుతం ఏమైంది?ఎందుకు ఇలా మారిపోయింది? అని చర్చించుకుంటున్నారు. పేషెంట్‌లా కనిపిస్తోందని ఒకరు అంటుంటే.. ఏదైనా అనారోగ్యమా? అని ఇంకొకరు కామెంట్ చేస్తున్నారు. ఇలా మారిపోయారేంటి? అని షాక్ అవుతున్నారు. మాట్లాడుకుంటున్నారు. ఇక మేకప్ లేకుండా, ఫిల్టర్ వాడకుండా ఇలా సహజంగా ఉన్న ఫోటోను కుష్బూ పెట్టడంతో అంతా రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. కుష్బూ ఎప్పుడూ కూడా ఫుల్ మేకప్‌తో నిండుగా కనిపించేలా ఉన్న ఫోటోలనే షేర్ చేస్తుంటుంది. అలాంటి కుష్బూ సడెన్‌గా ఇలా ఎలాంటి మేకప్ లేకుండా, సన్నగా మారిన లుక్కులో కనిపించడంతో అంతా అవాక్కవుతున్నారు. ప్రస్తుతం కుష్బూ తన భర్త సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తోంది. అరాన్మై 4, మద గద రాజా కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాన్ని రాబట్టాయి. మద గద రాజా ప్రమోషన్స్, సక్సెస్ పార్టీలో కుష్బూ ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. కుష్బూ గారు అద్భుతంగా ఉన్నారు.. ఇంతలా ఎలా తగ్గారు.. చాలా యంగ్‌గా కనిపిస్తున్నారని ఇంకొంత మంది కామెంట్లు చేస్తున్నారు. మీరు నిండుగా, పరిపూర్ణం గా, చబ్బీగా కనిపిస్తే మాకు నచ్చుతు ందిి మేడం అంటూ ఇంకొంత మంది ఫ్యాన్స్ రిక్వెస్టులు పెడుతు న్నారు. ఇదంతా డైట్ ఎఫెక్ట్ అయి ఉంటు ందని చాలా మంది మాట్లాడుకుం టున్నారు. ప్రస్తుతం కుష్బూ అయితే సినిమాలు, సీరియల్స్, ఎంటర్టైన్మెంట్ షోలు అంటూ తెలుగు, తమిళ భాషల్లో సందడి చేస్తోంది. కానీ సిల్వర్ స్క్రీన్ మీద కుష్బూకి సరైన హిట్ మాత్రం పడటం లేదనిపిస్తోంది.



# ఇప్పటికీ ఎప్పటికీ ఆమెను మర్చిపోలేను





హీరోయిన్స్‌తో మానసిక సంబంధాలు తప్పితే శారీరక సంబంధాలు పెట్టుకోలేదు అని అన్నారు లెంజడరీ దర్శకుడు వంశీ. ఈయన హీరోయిన్ పరిచయం చేసిన స్టార్ హీరోయిన్ భానుప్రియతో దర్శకుడి వంశీ ప్రేమకథ అందరికీ తెలిసిందే. చాలాఏళ్ల తరువాత వీళ్ల ప్రేమకథ గురించి ఓపెన్ అయ్యారు దర్శకుడు వంశీ. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'ఎవ్వరితోనూ నాకు ఫిజికల్ రిలేషన్ లేదు. నాకు ఎవరో హీరోయిన్‌తో ఏదో ఉందని చెప్పుంటారు కానీ.. అలాంటిదేం లేదు. ఆమెతో సైతం నాకు శారీరక సంబంధం లేదు. ఆ మనిషిపై ఒకరకమైన ఇష్టం మాత్రమే. అదెందుకో తెలియదు. అవన్నీ బయటకు చెప్తే బాగోదు కానీ.. మానసికంగా ఇష్టపడితే తప్ప నేనేం చేయను. ఆ హీరోయిన్ ఎఫైర్ ఉందని అన్నారు తప్ప.. మరో హీరోయిన్ పేరు వినిపించలేదు. నేను వాణి విశ్వనాథ్ గారితో కూడా సినిమాలు చేశాను. శోభన గారు అంటే నాకు చాలా ఇష్టం. ఆమెది అద్భుతమైన వ్యక్తిత్వం. ఒక వ్యక్తిని నా మనసులో అనుకున్నప్పుడు.. మానసికంగా కూడా వేరే ఆమెను నేను అనుకోలేదు. ఎవరి జోలికి పోలేదు. ఆమెను నేను మర్చిపోతే వెళ్లేవాడినేమో. అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ మర్చిపోను. ఇష్టమైన మనిషి నాతో లేదన్నప్పుడు బాధ ఉంటుంది. అంతకుమించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయను. అది అంతవరకే. నాకు జ్ఞాపకాలంటే ఇష్టం. ఆ జ్ఞాపకాలతోనే ఉంటాను. వర్తమానం నాకు నచ్చదు. అది జ్ఞాపకం అయినప్పుడే బాగుంటుంది. గతం నిజం కావాలని కూడా కోరుకోను.. ఎందుకంటే అది నిజం కాదు కాబట్టి.

చాలా ఏళ్ల క్రితం కొంతమంది రైటర్స్‌తో నేను బ్యాంకాంక్ వెళ్లాల్సి వచ్చింది. ఒక హీరోయిన్‌ని కలవడం కోసం. నాతో పాటు వచ్చిన ఒక యంగ్ రైటర్.. ఒక రూం చూపించి.. ఈ రూంలో పలానా డైరెక్టర్ (పేరు చెప్పను) ఐదుగురు అమ్మాయిలతో ఒక నైట్ గడిపాడండీ అని చెప్పాడు. ఆ మాట విన్న తరువాత నాకు అది సహించలేదు. నేను ఆ రకం కాదు' అని అన్నారు వంశీ. ఇక భానుప్రియతో వంశీ ప్రేమకథ ఎందుకు బెడిసికొట్టిందో.. వీళ్ల ప్రేమకథలో విలన్ ఎవరంటే.. 'సితార' చిత్రంతో భానుప్రియను హీరోయిన్‌గా పరిచయం చేసిన దర్శకుడు వంశీ.. అన్వేషణ, జేబుదొంగ, స్వర్ణకమలం, ఖైదీ నెం.786, దొంగమొగుడు, విజేత ఇలా అనేక చిత్రాల్లో భానుప్రియను హీరోయిన్‌గా పెట్టి.. వంశీ చెక్కిన శిల్పంగా పేరుతీసుకొచ్చారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,